

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

గురువారం, 22 మే 2025

పేజీలు 10




## జీడిపల్లికి చర్చకు రమ్మంటే ఎమ్మెల్సీ కుంటిసాకులు చెప్తున్నాడు

### రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హంద్రీనీవా కాలువ పనులు పరిశీలించడానికి ఉరవకొండ నియోజకవర్గానికి వస్తే వైసిపి నాయకులు ఆయన విమర్శిస్తూ ప్రకటనలు చేశారని నేను స్పందించి ఎవరు ఏ పనులు చేశారో బహిరంగంగా చర్చించుకుందాం అంటే ఎమ్మెల్సీ శివరామరెడ్డి ని జీడిపల్లికి రమ్మంటే కుంటి సాకులు చెప్తున్నాడని విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ఎన్టీ రామారావు ఆలోచనలతో రాయలసీమకు ఎలాగైనా సాగునీరు సౌకర్యం కల్పించాలని తలంపుతో చేసిన ప్రయత్నం హంద్రీనీవా పథకం అని, 1996లో చంద్రబాబు శంకుస్థాపన చేయడం తొలిదశలు పనులు ప్రారంభించడం జరిగిందని, 2005లో కాంగ్రెస్ పరిపాలనలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆ పనులు కొనసాగించారని, మరల కిరణ్ కుమార్ రెడ్డి ఆ పనులు మరింత వేగవంతం చేయడం జరిగిందని, అయినా అరకొర పనులు మాత్రమే చేశారన్నారు.**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** 2014 నాటికి విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత కేవలం మాల్యాల దగ్గర నుండి రెండు పంపులు మాత్రం పనిచేసేవని, 2016 నాటికి ఆరు పంపులు రన్ అయ్యే విధంగా కాలువలు బాగా చేసి తొలి దశలో 216 కి.మీల దూరం నుంచి ఈ కాలువ ద్వారా జీడిపల్లి రిజర్వాయర్ నీటిని తీసుకురావడం జరిగిందన్నారు, 2019లో జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కేవలం 2000 క్యూసెక్కుల నీరు మాత్రమే వస్తున్నాయనీ, దీనిని 6000 క్యూసెక్కుల పెంచుతున్నానని, సమాంతర కాలువ తవ్వుతానని చెప్పి వైసిపి ఐదేళ్ల పరిపాలనలో కనీసం ఒక మట్టి గంపని కూడా తీయలేదన్నారు. కనీసం కరెంట్ బిల్లులు కూడా చెల్లించలేక పోయారన్నారు. 2024 సంవత్సరంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా, ఉరవకొండ నియోజవర్గ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఆర్థిక మంత్రి అయిన తర్వాత హంద్రీనీవాకు రూ.3700కోట్లు కేటాయించి పనులను పరుగులు పెట్టిస్తున్నామని, ఏదైతే ఒర్జినల్ డిజైన్ ఉందో 3850 క్యూసెక్కుల నీటిని అంటే 12 పంపుల ఆన్ చేసి నీటిని కాలువ ద్వారా నిండుగా తీసుకు రావాలనీ చంద్రబాబు తపత్రయము అన్నారు. ఆ పనులు చేస్తున్న క్రమంలో ఆ పనులను చూడ్డానికి చంద్రబాబు నాయుడు ఉరవకొండ నియోజకవర్గం వస్తే వైసిపి నాయకులు ఆయనను విమర్శిస్తూ ప్రకటన చేశారని నేను స్పందించి ఏ ఏ ప్రభుత్వంలో ఏమేమి పనులు చేశారో చర్చించుకుందాం అని అంటే, ఎమ్మెల్సీ శివరాం రెడ్డి సరే అన్నారని,

మిగతా 3లో



## యోగా జీవితంలో భాగం కావాలి..

### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి, మేజర్ న్యూస్:** యోగాంధ్ర సాధన లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన యోగాభ్యాస కార్యక్రమానికి జిల్లాలో శ్రీకారం చుట్టామని దీనిలో భాగంగా నెల రోజులపాటు నిర్వహించనున్న యోగా మంత్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొమ్మారు. యోగా ప్రతీ ఒక్కరి జీవితంలో భాగం కావాలని ఆయన పిలుపునిచ్చారు.పుట్టపర్తి పట్టణంలోని సాయి ఆరామం నందు యోగా భ్యాస కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ బుధవారం ఉదయం ప్రారంభించారు. జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం దేశవ్యాప్తంగా భారీ ఎత్తున జరగనుందని,రాష్ట్రంలో ఆరోజు విశాఖపట్నంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే ఈ వేడుకకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరు కానున్నారన్నారు. ఈ నేపథ్యంలో నెల రోజుల ముందునుంచే యోగా అభ్యాసన, విస్తృత అవగాహనా కార్యక్రమాన్ని జిల్లాలో ప్రారంభించామన్నారు. రక్తపోటు, మధుమేహం లాంటి జీవనశైలి వ్యాధులను నియంత్రించేందుకు యోగా దోహదపడుతుందని చెప్పారు. పిల్లలనుంచి పెద్దలు వరకు, స్త్రీపురుష బేధం లేకుండా ప్రతీఒక్కరూ యోగాను అభ్యసించవచ్చునని సూచించారు.

## తాడిపత్రిలో 25న మినీ మహానాడు

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని



దివాకర్ రెడ్డి పెట్రోల్ బంక్ వెనకాల ఉన్న శ్రీ కృష్ణదేవరాయ కళ్యాణ మండపంలో ఈనెల 25న ఆదివారం మినీ మహానాడు కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే కార్యాలయం వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జెసి అభిమానులు, పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం విందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## సర్వసభ్య సమావేశంలో కునుకు తీసిన విద్యుత్‌శాఖ ఎస్‌ఈ





రసాభాసగా కొనసాగుతున్న సర్వసభ్య సమావేశంలో కునుకు తీస్తున్న విద్యుత్ శాఖ ఎస్ ఈ శేషాద్రి శేఖర్

### ప్రజా సమస్యలు పట్టవా అంటూ ప్రశ్నిస్తున్న వైనం

### నిద్రించేందుకు సమావేశాలకు వస్తున్నారంటూ తీవ్ర విమర్శలు

**అనంతపురం మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అత్యంత సమర్ధవంతమైన పాలన సాగుతోందని ప్రభుత్వం తామంతట తాము పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటుంది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్, ముగ్గురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఇవేమీ పట్టించుకోకుండా నిద్రమత్తులో మునిగాడు కానీ అధికార యంత్రాంగం మాత్రం ప్రజా సమస్యలను పట్టించుకోకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఏకంగా ప్రభుత్వానికే చెడ్డపేరు తెచ్చే పరిస్థితి నెలకొంది. ఎందుకు నీకు దర్శనం నగరంలోని జడ్పీ సమావేశ

మిగతా 2లో



## రాయితీపై విత్తన వేరుశనగ

- **వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడుతో చర్చించిన సత్య కుమార్**
- **రెండు రోజుల్లోగా పంపిణీకి ఆదేశాలు**

**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** ఖరీఫ్ సాగు కోసం రైతులకు పంపిణీ చేసే వేరుశనగ విత్తన కాయలకు ప్రభుత్వం అందించే సబ్సిడీ విషయంపై అమరావతిలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ బుధవారం చర్చించారు. వేరుశనగ, కంది సబ్సిడీ, సరఫరాలో ఏర్పడే సమస్యలపై అచ్చెన్నాయుడుని వ్యక్తిగతంగా కలిసి ఈ సమస్యను వివరించారు. ఈ సమావేశంలో మంత్రివర్యులు సమస్యలపై సమగ్రంగా చర్చించగా, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెం నాయుడు కొన్ని సమస్యలు పరిష్కారమయ్యాయని తెలియజేశారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న అంశాలపై అధికారులతో తక్షణమే చర్చించి తగిన నిర్ణయాలు

మిగతా 2లో

## ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించి ప్రాణాలు కాపాడుకోండి

### ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ప్రతి ఒక్క ద్విచక్ర వాహన దారుడు శిరస్త్రాణం ధరించి ప్రాణాలు కాపాడు కోవాలని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని హిరేదాహాల్ గ్రామంలో పర్యటించి, ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. మండలంలో పలు గ్రామాలలో ఇప్పటికే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. తమ తమ పరిధిలో ఉండే ప్రధాన వీధుల్లో స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు.. నేరాల నియంత్రణ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సీసీ కెమెరాలు ఉండడంతో గ్రామాలలో నేర నియంత్రణ తక్కువ అవుతుంది అన్నారు. మండలంలో తిరిగే వాహనదారులు అతివేగంతో ప్రయాణించకూడదని, ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు శిరస్రానం ధరించాలన్నారు.. ఒక ప్రాణం ఒక ఇంటి విలువ తెలిసిన ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు శిరస్రానం ధరించాలన్నారు . శిరస్రానం, ఇన్సూరెన్స్, లేని వారిపై అపరాధ రుసుము వసూలు చేస్తా మని హెచ్చరించారు. అలాగే బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించరా దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు నాగరాజు, రంగారెడ్డి, రామాంజనేయులు పాల్గొన్నారు.

## యర్రగుడి గ్రామంలో వైభవంగా శ్రీ హనుమంతరాయ స్వామి గోపుర కలశ ప్రతిష్ట



వెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని యర్రగుడి గ్రామంలో బుధవారం శ్రీ హను మంతరాయ స్వామి గోపుర, కలశ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. స్వస్తిశ్రీ విశ్వా వసు నామ సంవత్సర వైశాఖ బహుళ నవమి బుధవారం దేవాలయ నూతన గోపుర, కలశ ప్రతిష్ట మరియు సంప్రోక్షణ కార్యక్రమాలు వేద పండితులచే నిర్వహించారు. పూజా కార్యక్రమాల బుధవారం ఉదయం 8.10 ని.ల నుండి గంగపూజ, గోపూజ, పుణ్యాహవాచనం కలశస్థాపన. పూజా కార్యక్రమం నిర్వహించి 9:45 ని.ల నుండి భక్తుల నడుమ అంగన్యాస, కళాన్యాస జీవకళాన్యాస మరియు హోమాలు నిర్వహించారు. మ.12.30 ని.ల నుండి మహాబలి, పూర్ణాహుతి, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాదాలు అందించారు. మధ్యాహ్నం 1నుండి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కలశ గోపుర ప్రతిష్ట కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొని తిలకించారు.

## హిందు ముస్లింలు అన్నదమ్ముల్లాగ ఉండాలి – డిఎస్పీ నరసింగప్ప

### హనుమాన్ జయంతి శోభాయాత్ర ప్రశాంతంగా ముగించుకోవాలి



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని రేపు శోభా యాత్ర జరగనుంది. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని హిందు ముస్లిం సోదరులు అన్నదమ్ముల ప్రశాంతంగా శోభా యాత్ర ముగించుకోవాలని డి.ఎస్.పి నరసింగప్ప పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో డియస్పి నరసింగప్ప పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. అన్ని కులాల, మతాల పెద్దలను పిలిపించి వారికి పలు సూచనలు సలహాలు చేసారు డియస్పి నరసింగప్ప, భారత దేశంలో హిందు–ముస్లిం లు అన్నదమ్ముల వలే ఉన్నారని, ఐతే ఈ మధ్య జరిగిన ఓ సంఘటన చాలా బాధాకరమని, ఆ సంఘటనతో కొన్ని చోట్ల విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేసారని, అలా కాకుండా సోమందేపల్లి అంటే హిందు–ముస్లిం ల అపూర్వ స్నేహానికి నిలయంగా నిలపాలని, ఇంత వరకు ఎంతో ప్రశాంతంగ ఉన్న సోమందేపల్లి ఎపుడు ఇలానే ఉండాలని, ముఖ్యంగా శోభాయాత్ర వెళ్ళేటపుడు మసీదుల వద్ద, ముస్లిం సోదరుల ఇళ్ళ వద్ద ఎటువంటి కవ్వించు చర్యలు చేయకూడదని, హిందు సోదరుల శోభాయాత్రకు ముస్లిం సోదరులు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ పిస్ కమిటి సమావేశంలో సిఐ రాఘవన్, ఎస్సై రమేష్ బాబు అన్ని కులాల పెద్దలు పాల్గొన్నారు.





## నంది సన్నిధిలో యోగా వేడుకలు..

### లేపాక్షి లో జరిగే జిల్లా స్థాయి వేడుకలు

### మండల అధికారులు సమన్వయంతో పని చేయాలి

### ఆసుపత్రులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చేతన్

లేపాక్షి, మేజర్ న్యూస్: ఎంతో శిల్పకళ నైపుణ్యం కలిగిన లేపాక్షి దేవాలయం ఏకశిలా నంది సన్నిధి లోనే జిల్లాస్థాయి యోగా దినోత్సవ వేడుకలు జరుగుతాయని, జూన్ 21న జరిగే జిల్లా స్థాయి యోగా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చేతన్ పేర్కొ న్నారు. బుధవారం లేపాక్షిలో యోగా దినోత్సవ వేడుకలను నిర్వహణకై స్థలాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వీరభద్రాలయం ముందు భాగం నంది విగ్రహం, ఆర్టీసీ బస్టాండ్, జటాయు పక్షి ,నవోదయ విద్యాలయాలను పరిశీ లించారు. అనంతరం నవోదయ విద్యాలయంలో వేడుకలను నిర్వహించ డానికి స్థలాన్ని ఎంపిక చేశారు. కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ యోగా మంత్ ఈ రోజు నుంచి మొదలైందన్నారు. మండలంలోని సంబంధిత అధికారులంతా సమన్వయంతో పని చేయడమే కాకుండా ప్రతి పనిలో అవగాహన ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. మే 21 నుంచి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర– 2025 థీమ్ తో నెల రోజులు పాటు వివిధ ప్రాంతాల్లో యోగాపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రముఖులు, మహిళ లు, విద్యార్థిని, విద్యార్థులు, ఇతర రంగాలకు చెందిన వ్యక్తులతో ప్రజలను యోగాకు సన్నద్ధం చేసేలా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యే కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని ప్రజలందరికి యోగా పట్ల అవగాహన, ఆసక్తి కలిగించే ఉద్దేశ్యంతో అవగాహన ర్యాలీలు, మారథాన్ పరుగు, రంగోళీ, విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహిస్తామన్నారు. మండల, వార్డుల లో జరిగే యోగా కార్యక్రమా లకు అవసరమైన ట్రైనర్లు ను ఏర్పాటు చేశామన్నారు. గురు వారం నుంచి నవోదయ విద్యాలయం నందు యోగా కార్యక్రమాలు తహసీల్దార్, ప్రిన్సిపాల్, ఎంపిడిఓ ఆధ్వర్యంలో చేపట్టాలని వారిని ఆదేశించారు. అంతకు మునుపు జిల్లా కలెక్టర్ ప్రభుత్వాసుపత్రిని తనిఖీ చేశారు . పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్య సిబ్బందిని హెచ్చరించారు. మందులు ఇచ్చే గది, ల్యాబ్ టెక్నీషియన్ రూమ్, కాన్పుల గదిని పరిశీలించారు. వైద్య సిబ్బంది అంతా స్థానికంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఆనంద కుమార్, తహసీల్దార్ సౌజన్య లక్ష్మి, ఎంపిడిఓ నరసింహ మూర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ బి ఫార్మసీ పరీక్షా ఫలితాలు విడుదల



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం పరిధిలో ఏప్రిల్ నెలలో నిర్వహించిన పరీక్షలు బీ. ఫార్మసీ నాలుగవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్19) రెగ్యులర్, సప్లిమెంటరీ బీ.ఫార్మసీ నాలుగవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్ 15) సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య ఆదేశాలతో విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య వి.నాగప్రసాద్ నాయుడు, కంట్రోలర్ అఫ్ ఎక్జామి నేషన్ ఆచార్య ఎ.పి. శివ కుమార్ అడిషినల్ కంట్రోలర్స్ ఆచార్య జి. శంకర్ శేఖర్ రాజు, డాక్టర్ ఎం. అంకారావు, డాక్టర్ ఎస్. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.పరీక్షా పలితాల కోసం జె ఎన్టియుఏ వెబ్ సైట్ ను సంప్రదించాలని తెలిపారు.

## మినీ మహానాడుకు తరలి వెళ్లిన తెలుగు యువత నాయకులు



శింగనమల, మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలో తెలుగు యువత నాయకులు డి.మునీంద్ర ఆధ్వర్యంలో బైక్ ర్యాలీతో గార్లదిన్నె మండల కేంద్రంలో నిర్వహించిని మినీ మహానాడుకు బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో తెలుగు యువత నాయకులను అక్రమ కేసుల ద్వారా ఇబ్బందులు గురిచేశారని విమర్శించారు. అరాచక పాలన పోయి టిడిపి విజయం కోసం ప్రతి తెలుగు యువత నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు కూటమి అధికారంలోకి రావాలని కష్టపడి పనిచేశారన్నారు.శింగనమల నియోజకవర్గం లో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, అనంతపురం పార్లమెంటు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ గెలుపునకి ఎంతో కృషిచేసి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం శింగనమల నియోజకవర్గంలో జరుపుకొను మినీ మహానాడు పండుగ కార్యక్రమానికి శింగనమల గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగు యువత అత్యధికంగా బైక్ ర్యాలీ నిర్వహించి గార్లదిన్నె గ్రామానికి తరలి వెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశంలో కునుకు తీసిన విద్యుత్‌శాఖ ఎస్ఈ

» మొదటి పేజీ తరువాయి

మందిరంలో బుధవారం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజన నేతృత్వంలో జిల్లా సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు హాజరైన విద్యుత్ శాఖ ఎస్ ఈ శేషాద్రి శేఖర్ ఏకంగా ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కునుకుతీస్తూ తమ సమస్యలపై పట్టించు కోకుండా వ్యవహరించడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలు వారికి పట్టవా అంటూ తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఏకంగా జడ్పీ సమావేశ మందిరంలో అత్యంత రసా బసాగా సమావేశం కొనసాగుతున్న నేపథ్యంలో వాటన్నింటినీ పట్టించుకోకుండా విద్యుత్ శాఖ ఎస్ ఇ శేషాద్రి శేఖర్ కునుకు తీసిన సంఘటన చోటుచేసుకుంది. అందరూ ప్రజా సమస్యలపై ప్రధానంగా నీటి సమస్య ఇతర అంశాలను లేవనెత్తుతున్న నేపథ్యంలో ఆయన వాటిని ఏమీ పట్టించుకోకుండా కునుకు తీశారు. దీంతో ఆయన తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి సర్వసభ్య సమావేశాలలో నిద్రించడం ఏమిటి అని ప్రశ్నిస్తున్నారు. గతంలో డిఆర్ఓ మాలోల ఏకంగా జిల్లా స్థాయి సమావేశంలో పేకాట ఆడిన అంశం మరువకముందే మరో జిల్లా స్థాయి అధికారి ఇలా వ్యవహరించడంతో సర్వత్ర అధికార యంత్రాంగం పై విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఈ అంశంపై జిల్లా ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఆలయ ధర్మకర్తల మండలికి దరఖాస్తులు

తాడిపత్రి మేజర్ న్యూస్ : దేవదాయ శాఖ పరిధిలోని దేవాలయాలకు నూతన ధర్మకర్తల మండలి ఏర్పాటుకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు దేవదాయ అధికారి రామాంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాడిపత్రి పట్టణ పరిధిలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం, రూరల్ పరిధిలో గంగాదేవి పల్లి గ్రామంలో గంగాభవాని దేవాలయాలకు ఆసక్తి గలవారు నిర్దేశిత గడువు లోపల దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

## రాయితీపై విత్తన వేరుశనగ

» మొదటి పేజీ తరువాయి

తీసుకుంటామని సత్యకు మార్ కి హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి సత్యకుమార్ సత్యసాయి జిల్లా కలెక్టర్, డిఏఓ కు సంబంధిత అంశాలను వివరించి, సబ్సిడీ పంపిణీలో లోపం లేకుండా త్వరితగతిన రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేరుశనగ కాయల కోసం పంపిణీ కేంద్రాల వద్దకు వచ్చే రైతుల కోసం అన్ని సౌకర్యాలను కల్పించాలని , నాణ్యతలో రాజీ లేకుండా నాణ్యమైన విత్తన కాయలను పంపిణీ చేయాలన్నారు. పంపిణీలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. . రైతుల పక్షాన నిలబడి నాణ్యమైన విత్తన కాయలను అందజేయడానికి కృషి చేస్తున్న మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ కి సత్యసాయి జిల్లా రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# అందరి సహకారంతో విజయవంతమైన స్నాతకోత్సవం..

### గవర్నర్ అబ్దుల్ నజీర్ రాకతో మరింత ప్రత్యేకత సంతరించుకుంది...

### జేఎన్టీయూఏ ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం 14 వ స్నాతకోత్సవము విజయవంతమైందని, ఈ మహోత్సవానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ యస్. అబ్దుల్ నజీర్ హాజరు అయినందుకు ప్రత్యేక త చేకూరిందని.. ప్రతి అంశం చాలా చక్కగా జరిగినదని ఉపకులపతి ఆచా ర్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య తెలిపారు. బుధవారం జె.ఎన్.టి.యూ. ఉపకుల పతి కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన సమావేశంలో డైరెక్టర్లు, వివిధ కమిటీల కన్వీనర్లు, మెంబర్లు, కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది సమావేశంలో పాల్గొన్నారు. ఈ స్నాతకోత్సవము విజయవంతం కావడానికి ప్రతి ఉద్యోగి సహకారం ఉందని, అందరి తోడ్పాటుతోనే ఇది విజయవం తమైందని తెలిపారు. దాదాపు నెల నుండి ప్రత్యేక కమిటీలు వేసి ఎటువంటి సమస్యలు రాకుండా స్నాతకోత్సవము నిర్వహించామన్నారు. ఈ స్నాతకోత్సవాన్ని విజయవంతం చేసిన జిల్లా అధికారిక యంత్రాంగానికి, పోలీసు శాఖ వారికి ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ స్నాతకోత్సవాన్ని బాగా కవరేజ్ చేసిన ప్రెస్, మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. ఈ సందర్భంగా సిబ్బంది ని ఉపకులపతి అభినందించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య మాట్లాడుతూ స్నాతకోత్సవం విజయవంతం కావడానికి, ప్రతి ఒక్కరు సహకారం ఉందని, ప్రతి విభాగం, ప్రతి ఉద్యోగి కృషి చేశారని తెలి పారు. ఈ స్నాతకోత్సవాన్ని విజయవంతం చేసిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, ఉపకులపతి ఓ ఎస్డి ఆచార్య ఎన్. దేవన్న, యూనివర్సిటీ డైరెక్టర్లు ఆచార్య పి.ఆర్. భానుమూర్తి, ఆచార్య ఎస్.వి. సత్యనారాయణ, ఆచార్య వైశాలి ఘోర్పడే, ఆచార్య పి. సుజాత, ఆచార్య జి. ప్రశాంతి, ఆచార్య ఆర్. కిరణ్మయి, ఆచార్య నాగ ప్రసాద్ నాయుడు, ఆచార్య బి. దుర్గా ప్రసాద్, ఆచార్య ఎ. సురేష్ బాబు, ఆచార్య బి. ఈశ్వర్ రెడ్డి, ఆచార్య వి.బి. చిత్ర, ఆచార్య సి. శోభా బిందు, ఆచార్య జి.వి. సుబ్బా రెడ్డి, ఆచార్య టి. నారాయణ రెడ్డి, ఆచార్య ఎ.పి. శివ కుమార్, పి ఆర్ ఓ డాక్టర్ బి. ఓం ప్రకాష్, ఫైనాన్స్ ఆఫీసర్ శిరాజుద్దీన్, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. వసుంధర, బోధనేతర సిబ్బంది ప్రెసిడెంట్ జయకృష్ణ, సెక్రటరీ వి. రాజేష్, ఏఆర్ ఎస్. నాగభూషణ, రిజిస్ట్రార్ పి.ఎ. అబ్బాస్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన సభ్యత్వ ఐడి కార్డులు పంపిణీ



కనేకల్లు, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండల వ్యాప్తంగా జనసేన పార్టీ సభ్యత్వం తీసుకున్న జన సైనికులకు బుధవారం సభ్యత్వపు ఐడి కార్డులు జనసేన మండల నాయకులు పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ నాయకులు కార్యకర్తల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన ఇన్సూరెన్స్ తో కూడిన సభ్యత్వ కార్డులు పంపిణీ చేశారు. జనసేన పార్టీ గ్రామస్థాయిలో బలపేతం చేయడానికి కృషి చేస్తున్నారు. రాయదుర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మంజునాథ్ కరే గౌడ ఆదేశాలతో బొమ్మనహాల్ మండలంలో జరుగుతుంది. క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకున్న వారికి ఇన్సూరెన్స్ ఐడి కార్డులు పంపిణీ చేయడం జరిగింది. కార్యకర్తల కోసం జనసేన పార్టీ ఎప్పుడు పెద్ద పీట వేస్తుంది. జనసేన పార్టీ ప్రజల పార్టీ అని సికిందర్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు సికిందర్ బాషా, శివరాం బంగారం, ఖాదర్ భాష, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జేడిపల్లికి చర్చకు రమ్మంటే ఎమ్మెల్సీ కుంటిసాకులు చెప్తున్నాడు

›› మొదటి పేజీ తరువాయి

అప్పుడు నేనే శివరాంరెడ్డిని కొనకొండ్ల గ్రామంలో గాని, మీ ఇంటిలో గాని, లేదంటే అనంతపురంలో ప్రెస్ క్లబ్ లో గాని చర్చించుకుందాం అంటే వద్దు ఉరవకొండ నియోజకవర్గంలో రైతుల సమక్షంలో చర్చించుకుందాం అని తెలపడం జరిగిందని, జీడిపల్లి రిజర్వాయర్ హంద్రీనీవా కు అత్యంత కీలకమైన ప్రదేశమని ఇక్కడ ప్రశాంతమైన వాతావరణంలో చర్చించుకుందాం అంటే ఇక్కడ రాకుండా ఉరవకొండ శిలాఫలకం దగ్గర చర్చించుకుందాం అని అంటున్నాడని జీడిపల్లికి రమ్మంటే రాలేదన్నారు. 2019లో జగన్ ఏమేమి చేశాడు, 2024 ఇప్పుడు చంద్రబాబు నాయుడు ఏమేం చేస్తున్నాడు ఇవన్నీ చర్చించుకోవడానికి ఇది మంచి వేదిక అవుతుందని ఎమ్మెల్సీ శివరామిరెడ్డి ఆహ్వానించడం జరిగిందని, కానీ ఇప్పుడు చూస్తే ట్రాన్స్పోర్ట్ ఇబ్బంది, వర్షం వస్తుందని చెప్తున్నాడని, ఉరవకొండ వరకు వచ్చిన వ్యక్తి జీడిపల్లి కి రావడానికి ఏమి ఇబ్బంది అన్నారు. ఇక్కడికి వచ్చిన రైతుల మధ్యన చర్చిస్తే రైతులకు ప్రజలకు అసలు విషయాలు తెలుస్తాయని, మరింత క్షుణ్ణంగా వివరాలు తెలుసుకోవచ్చు అంటే, ఆయన అన్ని కుంటి సాకులు చెబుతు న్నారని, నేను ఇక్కడ చర్చ వేదిక పెట్టడానికి వేదిక ఏర్పాటు చేసుకున్నానని టిడిపి నాయకులకు, వైసీపీ నాయకులకు, ప్రజాసంఘాల నాయకులకు, రైతులకు, విలేకరుల మొత్తంగా 300 మందికి తగ్గట్టుగా చర్చ వేదిక ఏర్పాటు చేశామని, కానీ ఎమ్మెల్సీ శిలాఫలకం దగ్గర చర్చిద్దాం అంటున్నాడని కానీ అక్కడ వేదిక కూడా ఏర్పాటు చేయకుండా చర్చిద్దాం అంటే ఎలా సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి నాయకులు, రాయ దుర్గం, ఉరవకొండ నియోజవర్గం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హ్యాండ్లూం టెక్నాలజీ లో ప్రవేశాలు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్ లూమ్ టెక్నాలజీ, వెంకటగిరి, తిరుపతి జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో 1992వ సంవత్సరం లో ప్రారంభించబడింది. ఈ సంస్థలో హ్యాండ్ లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ టెక్నాలజీలో 3 సంవత్సరముల డిప్లొమా కోర్సులో శిక్షణ ఇచ్చి కేంద్ర ప్రభుత్వ జౌళి శాఖ వారిచే సర్టిఫికెట్స్ జారి చేయనున్నట్లు జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సంస్థలో దక్షిణ భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, పాండిచ్చేరి, రాష్ట్రములకు సంబంధించిన అభ్యర్థులకు ప్రవేశాలు కల్పించబడుచున్నాయి. భారతదేశంలో ఉన్న 11 హ్యాండ్ లూమ్ ఇనిస్టిట్యూట్స్ లో వెంకటగిరి ఇనిస్టిట్యూట్ ఒకటి. 10వ తరగతి పాస్ అయిన అభ్యర్థులకు వారి మార్కుల మెరిట్ ఆధారంగా ప్రవేశాలు కల్పించబడుతాయి. ఇంటర్మీడియట్ (ఎం.పి.సి) ఐటిఐ (2 సంవత్సరములు) పాస్ అయన వారు నేరుగా రెండ వ సంవత్సరంలో చేరవచ్చు. ఈ కోర్సు చదివేవారందరు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేర కు స్టైఫండ్ రూ:2500 పొందుటకు అర్హులు. ఈ కోర్సు పూర్తి చేసిన వారికి వెంటనే క్యాంపస్ సెలెక్షన్స్ ద్వారా అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించబడును, చేనేత, జౌళి శాఖకు సంబంధించిన ప్రభుత్వ ఉద్యోగాల కొరకు వీరికి అవకాశం కలదు. ఈ కోర్సుపూర్తి చేసిన అభ్యర్థులు కు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదుగుటకు అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఉన్నత చదువులు చదవాలను కున్న వారు ఈ కోర్సు చేసిన తరువాత నేరుగా రెండవ సంవత్సరం బి.టెక్ లో ప్రవేశించవచ్చు. ఇతర వివరముల కొరకు కాలేజి వెబ్ సైట్ ను సందర్శించ గలరు మరింత సమాచారం కొరకు పోన్ నంబర్లు 9866169908, 9010243054 లను సంప్రదించ గలరు. అప్లికేషన్లు జూన్ ఒకటో తేదీలోపు పంపాలని తెలిపారు.

# ఉధృతంగా పరవళ్ళు తొక్కుతున్న వేదవతి, హగిరి

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించిన రెవిన్యూ అధికారులు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు మండల ప్రాంతాలలో మంగళ వారం కురిసిన భారీ వర్షాలతో వేదవతి నది హగిరి ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తుండడంతో కనేకల్లు మాల్యాము రాక పోకలు నిలిచిపోయాయి. వేదవతి హగిరి ఉధృతంగా ప్రవహిస్తుందని ఈ రహదారి వెంట మనుషులు గాని వాహనాలను తిరగరాదని తగు జాగ్రత్తలు పాటించాలని రెవెన్యూ అధికారులు ప్రజలకు సూచించారు. భద్రతను దృష్టిలో ఉంచుకొని మాల్యం నుండి కనేకల్ వైపు ప్రయాణాలు తాత్కాలికంగా నివారించాలని, మాల్యం వెళ్లే వారు చెరువుగట్టు మార్గాన్ని ఉపయోగించాలని అధికారులు సూచిస్తున్నారు. రాబోయే మూడు నాలుగు రోజులు కూడా వర్షాలు కొనసాగే సూచనలు ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పిడుగులు పొడి అవకాశాలు ఎక్కువగా ఉండటం వలన ప్రజలు చెట్ల కింద ఉండకుండా ఇళ్లలోనే ఉండాలని కరెంటు స్తంభాలకు దగ్గరకు వెళ్లరాదని సూచించారు.

# సమగ్ర పండ్ల తోటల అభివృద్ధి ప్రణాళిక రైతులకు గొప్ప వరం

### మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాంద్ భాషా



కనేకల్, మేజర్ న్యూస్ : సమగ్ర పండ్ల తోటల అభివృద్ధి ప్రణాళిక రైతుల పాలిటి ఒక గొప్ప వరం అని రాయదుర్గం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాంద్ భాషా అన్నారు. ఈ సందర్భంగా రాయదుర్గం మార్కెట్ యాడ్ డైరెక్టర్ చాంద్ భాష మాట్లాడుతూ జిల్లా కొరకు సమగ్ర పండ్ల తోటల అభివృద్ధి ప్రణాళికను సీఎం చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారన్నారు. రైతుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నో విధాలుగా అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నాడు అన్నారు. అనంతపురం పండ్ల తోటల అభివృద్ధి ఎనిమిది రకాల అంశాల పైన పరిశోధిత్వక అధ్యయనం మరియు రైతన్నలకు విలువైన సలహాలు సూచనలు మార్గదర్శకాలు మార్కెటింగ్ మొదల అంశాలను ఇందులో పొందుపరచడం జరిగిందన్నారు. జిల్లాలోని రైతులందరూ సిరి సంపదలతో సరికొత్త ఆవిష్కరణలకు రైతులకు తోడుగా నిలిచేందుకు రూపకల్పన చేశామన్నారు. రైతులు సమగ్ర పండ్ల తోటల అభివృద్ధి ప్రణాళిక ఆవిష్కరించిన పుస్తకాలను ఆన్లైన్ ద్వారా రైతులందరూ ఉపయోగించుకోవాలని రైతులకు సూచించారు.

### అనుమతి లేకుండా ఛాంబర్‌లోకి

# చొరబడటం తగునా?

### మేయర్ మహమ్మద్ వసీమ్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయంలోని నగర ప్రథమ పౌరుడైన మేయర్ ఛాంబర్ లోకి తెలుగుదేశం నాయకులు చొరబడటం తగదని మేయర్ వసీమ్ అన్నారు. బుధవారం టీడీపీ నేతలు మేయర్ ఛాంబర్ లోకి చొరబడి సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఫోటోలను పెట్టడాన్ని మేయర్ తప్పు బట్టారు. టీడీపీ నేతల తీరు తగదన్నారు. నా అనుమతి లేకుండా ఛాంబర్ లోకి ఎలా వస్తారని ప్రశ్నించారు. టీడీపీ నేతలకు కనీసం ప్రొటోకాల్ తెలియదా అని నిలదీశారు. నా ఛాంబర్ లోకి ప్రవేశించం దాన్ని చూస్తే దౌర్జన్యమే మీ విధానమా అని అందరూ అనుకొనే పరిస్థితి ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం ఫోటోలు పెట్టాలనుకుంటే కమిషనర్ ను సంప్రదించాలన్నారు. ఆ తర్వాతే అధికారికంగా పెట్టాలే కానీ చొరబడి పెట్టడం ఏ విధానం అన్నారు. జెడ్పీ కార్యాలయం లో టీడీపీ ఎమ్మెల్యేల తీరును ఖండిస్తున్నా మన్నారు. టీడీపీ ఎమ్మెల్యేలు దౌర్జన్యంగా మహిళా చైర్ పర్సన్ ఛాంబర్ లోకి అనుమతి లేకుండా ఎలా వెళ్తారు అని తప్పు బట్టారు. కనీసం టీడీపీ నేతలకు సభ్యతా సంస్కారం తెలీదా అని నిలదీశారు. రాష్ట్రంలో అమలు అవుతున్న రెడ్ బుక్ రాజ్యాంగం లో భాగంగా అనంతపురం లో కూడా అమలు చేస్తున్నారా అని గుర్తు చేశారు.

**CHANGE OF NAME**

No.090430086 Rank.HC GD **Pendela Lakshmi Naidu W/o Pendela Sujatha**, Hindu, Major, Resident of Door No.3/3. Kothapalli Village. Putlur Mandal, Anantapur Dist, do hereby solemnly affirm and state as follows.

My name is **'Sujatha'**. My parental surname is 'Ganapatri. I got married with **Lakshmi Naidu**. His surname is **'Pendela'**, as per my Parental Surname & My Marriage Certificate my name is mentioned as **'Ganapatri Sujatha'**. After the marriage, my name is prefixed with the surname of my husband **'Pendela'** and I have registered my name as **'Pendela Sujatha'** at the time of taking aadhar card bearing no. 3203 8653 2987.

**PASSPORT CHANGE**

**SYED KARISHMA (Old) W/o SYED SHAHINSHA SHA QUADRI (Old)** Door No: 1-701, 2nd Road, Anantapur, Andhra Pradesh - 515 001. Have Changed my Name & Husband Name to **SHAIK KARISHMA (New) W/o. SYED SHAHINSHA (New) DOB:- 10-01-1988** For all future purposes.

## మెగా రక్తదాన శిబిరం

**- రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి**

**- ఎమ్మెల్యే జేసీ రక్త దాతలకు పిలుపు**




తాడిపత్రి మేజర్ న్యూస్ : తలసేమియా బాధితులు, చిన్నారులు, గర్భిణులు,రోడ్డు ప్రమాదాల బారిన పడిన వారి కోసం రక్తం రక్తదానంతో ఇతరుల జీవితాల్లో వెలుగు నింపాలని ఉద్దేశంతో రక్తం కొరత నివారణకై రక్తదాతలు కదిలి రావాలని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి పెద్ద ఎత్తున పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారి ఆదేశాలతో మెగారక్తదాన శిబిరం కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు బుధవార%శీ% రక్తదాన సంఘ%శీ% ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నందు ఈనెల 25న ఆదివారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున మెగా రక్తదాన శిబిరంలో వివిధ స్వచ్ఛంద సంస్థలు, రక్తదాతలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని రక్తదాతల సంఘం సభ్యులు కోరారు. కార్యక్రమంలో పాల్గొనడానికి విజ్జి -990877311, చంద్ర-91541 18711, రంగస్వామి-9133593280, గల నంబర్లను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. రక్తదాతలకు ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 9 నుండి ప్రారంభం అవుతున్న సందర్భంగా అల్పాహారం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## హనుమాన్ జయంతి ఉత్సవానికి వితరణ..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం నిర్వాహకులైన, సాయి ఆదిత్య కన్స్ట్రక్షన్ అధినేత పురుషోత్తమ మురళీకృష్ణ సహకారంతో హనుమాన్ జయంతి ఉత్సవానికి విరాళాన్ని అందించారు. అనంతపురంలోని కళ్యాణదుర్గం రోడ్డు, బసవ తారక నగర్ లో ఉన్న శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో హను మాన్ జయంతి సందర్భంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. స్వామివారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు అలంకారాలు చేయనున్నారు. సాయంత్రం స్వామివారిని వీధుల్లో ఊరేగించనున్నారు. ఈ ఉత్సవానికి సాయి ఆదిత్య కన్స్ట్రక్షన్ అధినేత పురుషోత్తమ మురళీకృష్ణ 10 వేల రూపాయలు అందించారు. అలాగే నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు స్వయంపాక, అన్న ప్రసాద వితరణకు 5 వేల రూపాయలు విలువచేసే నిత్యవసర సరుకులను అందించారు. మా సంకల్పం మీ అభివృద్ధి నినాదంతో నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చేస్తున్న మా సేవలకు సహకరిస్తున్న, ఆదరిస్తున్న, అభినందిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు శశికళ, అనంతమ్మ, అనంతప్ప, భక్తులు పాల్గొన్నారు.



## భారీగా తిరంగా ర్యాలీ

గుత్తి, మేజర్ న్యూస్ : ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంతో ప్రజాప్రతినిధులు, అధికారులు, భారీగా త్రిరంగా ర్యాలీ నిర్వహించారు. బిజేపీ నాయకులు తిమ్మారెడ్డి, వెంకప్ప, అకుల శీనా అద్వర్యంలో బుధవారం నిర్వహించిన ఈ ర్యాలీలో గుంతకల్లు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కొట్రికే మధుసూధన్ గుప్తా, మునిసిపల్ కమీషనర్ జబ్బర్ మీయా హజరైయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలోని గాంధీ సర్కిల్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు జాతీయ గీతం పాడుతూ ర్యాలీ చేశారు. అనంతరం ఉగ్రవాదుల చేతిలో మరణించిన జవాన్లకు పర్యాటకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రక్షణకు దేశ సరిహద్దుల్లో జవాన్లు ప్రాణాలు లెక్కచేయకుండా విధులు నిర్వహించడం వల్లనే మనం ఇక్కడ ప్రశాంతంగా జీవించగలగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రజాప్రతినిధులుతో తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన

# పెన్నహోబిలం బ్రహ్మోత్సవాలు

**సహకరించిన అన్ని శాఖల అధికారులు, భక్తులకు ధన్యవాదములు**

**దేవాలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్ బాబు**





ఉరవకొండ, మేజర్ న్యూస్ : పెన్న హోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా ముగిసినట్లు, భక్తులకు అవసరమైన సదుపాయాలు కల్పించడంలో సహకరించిన అన్ని శాఖల అధికారులకు ధన్యవాదములు తెలుపుతున్నట్లు దేవాలయ కార్యనిర్వాణాధికారి సాకే రమేష్ బాబు తెలిపారు. బుధవారం దేవాలయ కార్యనిర్వానదికారి సాకే రమేష్ బాబు విలేకరులతో మాట్లాడారు. 2025 మే 9వ తేదీ ప్రారంభం నుంచి 2025 మే 20 చివరిదాకా కొనసాగిన బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగియడంతో సంతోషం వ్యక్తం చేశారు. బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన బ్రహ్మ రథోత్సవం ఎలాంటి అడ్డంకులు లేకుండా పరిసమాప్తం కావడం స్వామివారి ఆశీర్వాదంగా తెలిపారు. బ్రహ్మోత్సవాలకు ముందే నియోజకవర్గ ప్రత్యేక అధికారి, డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్, ఉరవకొండ తహసిల్దార్ ఎస్. మహబూబ్ బాషా, ఎంపీడీవో రవి ప్రసాద్, ఉరవకొండ సిఐ మహానంది, ఎస్సై జనార్దన్ నాయుడు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులను సమన్వయపరచి భక్తులకు ఏర్పాట్లు కల్పించడంలో సూచనలు, సలహాలు ఇవ్వడం కలిసి వచ్చిన అంశమని చెప్పారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అన్ని శాఖల అధికారులు తమ వంతు బాధ్యతగా భక్తులకు సేవలు అందించినట్లు కొనియాడారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎంపీడీవో రవి ప్రసాద్, మండల విస్తరణ అధికారి సతీష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర పారిశుధ్యం మెరుగుకు చర్యలు చేపట్టారని కితాబిచ్చారు. తాగునీటికి అవస్థలు పడకుండా ఆర్డబ్ల్యూఎస్ జేఈఈ ఐజయ్య, సిబ్బంది భక్తులకు తమ వంతు తోడ్పాటు అందించారని గుర్తు చేశారు. రథోత్సవం సజావుగా సాగేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్ కావ్య అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చారని చెప్పారు. బ్రహ్మోత్సవాల్లో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అవాంతరాలు చోటు చేసుకోకుం డా, ఎలాంటి ప్రమాద ఘటనలు కలగకుండా విద్యుత్ ఏఈ గురుమూర్తి, అగ్నిమాపక అధికారి భీమ లింగయ్య ముందస్తు చర్యలు తీసుకోవడం కలిసొచ్చిన అంశంగా తెలిపారు. ఐదు రోజులపాటు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి భక్తులకు పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించారని, ఎలాంటి అసౌకర్యం లేకుండా భక్తులకు ఉరవకొండ ఆర్టీసీ డిపో వారు బస్సు సర్వీసులు నడిపారని చెప్పారు. ఉరవకొండ అర్బన్, రూరల్ సిఐలు మహానంది, సయ్యద్ చిన్న గౌస్, ఉరవకొండ ఎస్సై జనార్దన్ నాయుడు తమ పోలీస్ సిబ్బందితో పకడ్బందీ బందోబస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా శ్రీవారి రథోత్సవం సందర్భంగా స్వామి అమ్మవార్ల దర్శనార్థం పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్త జనానికి పోలీస్ శాఖ వారు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు దగ్గరుండి దర్శన ఏర్పాట్లు కల్పించారని ప్రశంసించారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాల మేరకు తెదేపా నాయకులు, కార్యకర్తలు బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడానికి తమ వంతు సహకారం అందించినట్లు వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు చెప్పారు. అదేవిధంగా పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరై స్వామివారిని దర్శించుకున్న యావన్మంది భక్తజనానికి, పరిసర గ్రామాల ప్రజలకు దేవాలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు ప్రత్యేక అభినందనలు తెలిపారు.





## రాప్తాడు ఆటోనగర్‌లో ఇక్కట్లు

**-బురదమయమైన ఆటోనగర్ లో రోడ్లు**

**-గుంతల రోడ్డులో వాహనాలు రాక గిరాకీలు లేవని వాపోతున్న మెకానిక్ లు**

**-పాలకులు అధికారులు సమస్యలను పరిష్కరించండి**

రాప్తాడు, మేజర్ న్యూస్: ఆటోనగర్లో వర్షాలు వచ్చినప్పుడు గుంతల రోడ్లలో .వర్షపు నీరు నిలిచి వాహనాల రాకపోకలకు ఎంతో ఇబ్బందులు కలుగుతున్నాయని వాహనాలు రిపేరుకు ఆటోనగర్ లోకి రావాలంటే వాహనదారులు భయపడుతున్నారని గిరాకీలు రాక మెకానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆటోనగర్లో మెకానిక్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాప్తాడు సమీపాన నిర్మించిన ఆటో నగర్లో మెకానిక్ లు సమస్యల నడుమ సతమతమవుతున్నారు. సమస్యలు స్థానిక మెకానికులు పలుమార్లు అధికారులు, పాలకవర్గ సభ్యులకు విన్నవించిన పట్టించుకునే నాథుడు కరువయ్యారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆటోనగర్ అంతా వర్షపు నీటితో నిండిపోయి బురద మయంగా మారాయి. మెకానిక్ షాపుల నడుమ వీధులలో వర్షపు నీరు నిల్వ ఉన్నాయి. వీధుల నడుమ పెద్ద పెద్ద గుంతలు పడ్డాయి. వర్షపు నీరు దిగువునకు వెళ్లేందుకు మురుగు కాలువలు నిర్మించకపోవడం తో వర్షపు నీరు అంతా మెకానిక్ షాపుల నడుమ నిల్వ ఉన్నాయి. వాహనాలు వచ్చేందుకు వీలు లేకుండా పోయింది. మెకానికులు స్థానికులు వీధులలో నడవలేకపో తున్నారు. రాప్తాడు ఆటో నగర్ 2010 సంవత్సరంలో ఏపీ ఐఐసీ అధికారులు 33 ఎకరాలలో 445 షాపులు ఏర్పాటు చేశారు. షాపులన్ని టికీ సంవత్సరానికి ప్రభుత్వానికి రూ. 7.40 లక్షలు గుత్తలు చెల్లిస్తున్నారు. రెండు నెలల కిందట అధికారులు, పాలకవర్గ సభ్యులు ఆటోనగర్లో అర కొరగా రోడ్లకు మట్టి తోలించి చేతులు దులుపుకున్నారనే వాధన ఉంది. అధికారులు, పాలకవర్గ సభ్యులు స్పందించి ఆటోనగర్ లో రోడ్లకు మరమ్మతు పనులు చేయించాలని మెకానికులు కోరుతున్నారు.

### పలుమార్లు విన్నవించాం

**షామీర్ బాష యూనియన్ అధ్యక్షుడు**



రాప్తాడులో ఆటో నగర్ ప్రారంభించి దాదాపు 15 సంవత్సరాలు అవుతోంది. అప్పటి నుంచి ఏటా ప్రభుత్వానికి, స్థానిక పంచాయతీ కార్యాలయానికి గుత్తలు చెల్లిస్తున్నాము. ఆటోనగర్‌లో నీటి వసతి కల్పించారు. కొంత దూరం దారులకు మట్టి తోలించారు. వీధిలైట్లు వేయించారు. దారులకు మట్టి, సి సి దారులు,మురుగు కాలవలు నిర్మించలేదు. వర్షాకాలం లో అందరూ ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, పాలకవర్గ సభ్యులు స్పందించి సమస్యలు పరిష్కరించాలి.

## ఆపరేషన్ సింధూర్ విజయవంతంపై ర్యాలీ



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :ఆపరేషన్ సింధూర్ విజయవంతాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో భాజపా మండల అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ బుధవారం నిర్వహించారు. ఈ ర్యాలీలో తహ సిల్దార్ పుణ్యవతి ,ఎంపీడీవో సాల్మన్ రాజ్ పాల్గొని జండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బుక్కరాయసముద్రం పంచాయతీ కార్యాలయం వరకు తిరంగా ర్యాలీ కొనసాగింది.ఈ కార్యక్రమంలో ఏపీఎం నారాయణస్వామి, బిజెపి కార్యకర్తలు జనసేన జిల్లా కార్యదర్శి సోప్పా చంద్రా, నాయకులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ఫిట్‌నెస్ పరీక్షలు



కదిరి టౌన్, మేజర్ న్యూస్ :పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో బుధవారం ఆర్డిటి, జిల్లా క్రికెట్ సంఘం సబ్ సెంటర్ క్రికెట్ క్రీడా కారులకు ఫిట్ నేస్ పరీక్షలు నిర్వహించారు. ఏసీ ఏ ఏ సి ఏ అండ్ కండిషనల్ కోచ్ బొమ్మన్న జిల్లా క్రికెటర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని ఏసీఏ కోచ్ నజీర్ తెలిపారు. అండర్ 14, 16 ,19 విభాగాల్లో ప్రతిభ కలిగిన 20 మంది క్రీడాకారులకు 10 ఎం 20 ఎం బ్రాడ్ జంప్ యోయో టెస్ట్ తదితర విభాగాల లో నిర్వహించడం జరిగిందన్నారు. సీనియర్ క్రీడాకారులు టెస్టులను నిర్వహించడంలో సహకారం అందించి నట్టు పేర్కొన్నారు. ఫిట్నెస్ ఆవశ్యకత గురించి బొమ్మన్న క్రీడాకారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రంజి క్రీడాకారుడు తిరునాథరెడ్డి, సీనియర్ క్రీడాకారులు రేవంత్, ప్రశాంత్, భాను ప్రకాష్, సాయి ప్రణీత్, తదితరులు పాల్గొన్నారు.

## మా పంచాయతీలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయొద్దు

**– గ్రామ సభలో ముక్తకంఠంతో వ్యతిరేకించిన నరసనాయనికుంట గ్రామస్తులు**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంత నగర డంపింగ్ యార్డ్ ను మా గ్రామ పంచాయతీ పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేయొద్దని అనంతపురం రూరల్ మండలం నరసనాయని కుంట గ్రామ ప్రజలంతా ముక్తకంఠంతో వ్యతిరేకించారు. బుధవారం గ్రామంలో క్లస్టర్ పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటుపై గ్రామ ప్రజలతో అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేశారు. డంపింగ్ యార్డ్ మా గ్రామంలో ఏర్పాటు చేస్తే అనంత నగరానికి చెందిన వ్యర్థాలు, చెత్త, ప్లాస్టిక్ కవర్లు తదితర వాటిని ఇక్కడ తరలిస్తే వాటి నుంచి వచ్చే దుర్వాసనకు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని తెలియజేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మా గ్రామ పంచాయతీలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయవద్దని అధికారులకు గ్రామ ప్రజలు తెలియజేశారు. అయితే గ్రామ ప్రజలు అభిప్రాయాన్ని మండల అధికారులు దృష్టికి తీసుకెళ్తామని పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విలేజ్ హెల్త్ క్లినిక్ తనిఖీ



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : స్థానిక అనంతపురం పట్టణంలోని రుద్రంపేట 1 విలేజ్ హెల్త్ సెంటర్‌ను డాక్టర్ అనిల్ కుమార్ అదనపు డైరెక్టర్ (మాతా శిశు ఆరోగ్యం) డాక్టర్ యుగందర్ జిల్లా టీకాల అధికారి, సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అందించు టీకాల కార్యక్రమం, ఆర్‌సి హచ్ సేవలు, యు విన్ పోర్టల్ ఎంట్రీలు, ఓపి రిజిస్టర్లు ఏఎన్ఎం ల సేవలకు సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కొద్దిపాటి లోపాలను గుర్తించి, సేవలను మెరుగుపరచడానికి తీసుకోవలసిన చర్యలపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా, డాక్టర్ అనిల్ కుమార్ సర్ గారు, రుద్రంపేట-1 విలేజ్ హెల్త్ క్లినిక్ పనిచేస్తున్న ఏ ఎన్ ఎం సి. రామదేవి ఎం పి హెచ్ ఎ సేవలను అభినందించి, ఆమెకు గుర్తుగా ఒక ప్రశంసా పత్రాన్నిఅందజేసారు.

## రేషన్ డెలివరీ నిలిపివేయడం తగదు

**–రొళ్ల వైసిపి కన్వీనర్..**



రొళ్ల మేజర్ న్యూస్:ఏపీలో వైసీపీ ప్రభుత్వం ఇంటింటికి రేషన్ పంపిణీ కోసం తీసుకొచ్చిన మొబైల్ డెలివరీ యూనిట్ల వ్యవస్థకు కూటమి ప్రభుత్వం స్వస్తి పలకడం.మరియు వచ్చే నెల ఒకటవ తేదీ నుండి రేషన్ డోర్ డెలివరీ నిలిపివేయడం సరైన పద్ధతి కాదని ఇది చాలావరకు దుర్మార్గ మైన చర్య అని రొళ్ల మండల కన్వీనర్ నరసింహారెడ్డి,వైస్ సర్పంచ్,రవి వైసిపి, యువనేత మాతేష్,బుధవారం రోజు స్థానిక పట్టణం రొళ్ల లో నిర్వహించిన సమావేశంలో తెలియపరుస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లండి : ఎమ్మెల్యే



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పుట్టపర్తి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ప్రజలలోకి తీసుకువెళ్లాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన మినీ మహానాడులో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏడాది కాలంలో నియోజకవర్గంలో 18 కోట్లతో రహదారులు నిర్మించుకున్నామని, గత ఐదేళ్ల వైకాపా పాలనలో గుంతలకు కూడా మట్టి వేయలేదన్నారు. శ్రీ సత్య సాయి బాబా జయంతిని రాష్ట్ర పండుగగా ప్రభుత్వం అధికారికంగా గుర్తించిందని, వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించిందన్నారు. 175 నియోజకవర్గాలలో ఏ నియోజకవర్గం చేయని పనిని మనం చేశామన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కార్యకర్తల కోసం 30 ఏళ్లుగా పనిచేస్తున్నారని, కుటుంబాన్ని సైతం పక్కనపెట్టి పార్టీయే ప్రాణంగా పనిచేస్తున్నాడని, ఆయన చూపిన దారిలో తాను కూడా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి తాను సాయశక్తుల కృషి చేస్తానని, నియోజకవర్గ అభివృద్ధికి నాయకులు కార్యకర్తలు తనకు సహకారం అందించాలని కోరారు. నియోజవర్గంలోని అన్ని గ్రామాలకు రహదారులు నిర్మించి మీ ముందుకు వస్తానని, 175 చెరువులు నింపే కార్యక్రమాన్ని పూర్తి చేస్తానన్నారు. కోస్తా ప్రాంతంలో రెండు పంటలు ఎలా పండిస్తారో అలాగే ఈ ప్రాంతంలో కూడా రైతులు పంటలు పండించాలన్నారు. హార్టికల్చర్ రంగంలో పుట్టపర్తి నియోజకవర్గం మొదటి స్థానంలో నిలుపుదామని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నూతన టెక్నాలజీలతో రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నాడని, నూతన టెక్నాలజీ వల్ల అన్ని రంగాల వారు అభివృద్ధి చెందుతున్నారన్నారు. అనంతరం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు ప్రజలకు సరైన సేవలు అందించడం లేదని, పనుల కోసం ప్రజలు పదేపదే కార్యాలయాలు చుట్టూ తిరిగి విసిగిపోతున్నారన్నారు. నియోజవర్గంలో ఎవరు గ్రూపులను ప్రోత్సహించరాదని అవసరమైతే అలాంటి వారిని పార్టీ నుంచి తొలగిస్తానని హెచ్చరించారు. నాయకులు కార్యకర్తలపై అక్రమంగా నమోదైన కేసులను క్రమక్రమంగా తొలగించేలా చూస్తానని రఘునాథరెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం చెరువులో ముంపు భూములకు పరిహారం ఇవ్వడానికి ఏకగ్రీవంగా తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపుతామన్నారు. త్వరలో అసైన్మెంట్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామన్నారు. పుట్టపర్తి లో జరిగిన మినీ మహానాడు సందర్భంగా పోలీసులు పలుచోట్ల భారీ గేట్స్ ఏర్పాటు చేసి కార్యకర్తలను నాయకులను అదుపు చేయడంతో ఓ దశలో నాయకులు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు.

## కృషి ఉంటేనే లక్ష్యాన్ని చేరుకోగలం : మంత్రి సవితమ్మ

**– సమాజ సేవ కోసమే మా ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ – 200 మంది విద్యార్థులుకు ప్రతిభ అవార్డ్ లు పంపిణీ**



**పెనుకొండ మేజర్ న్యూస్ :** కృషి, పట్టుదల రెండు ఉంటేనే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడం సులువు అవుతుందని మంత్రి సవితమ్మ అన్నారు. కష్టపడే తత్వాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలని అప్పుడే ఉన్నత శిఖరాలని అధిరోహించొచ్చని అన్నారు. పెనుకొండ క్యా%శీ%పు కార్యాలయంలో బుధవారం నియోజకవర్గం వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదివి 10 వ తరగతి లో అత్యధిక మార్కులు ఇంటర్ మీడియట్ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు కు ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అందచేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చెనేత జౌళి శాఖామంత్రి వర్యులు సవితమ్మ .ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ సమాజ సేవకోసమే ఈ చారిటబుల్ ట్రస్ట్ ఉందని అన్నారు. ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని దేశాన్ని గడ గడ లాడించిన కరోనా సమయంలో నియోజకవర్గంలో ఎంతోమందికి ట్రస్ట్ ద్వారా సేవాకార్యక్రమాలు చేశామన్నారు. సంకల్పం మంచిదైతే విజయం తనంతట తానే దరి చేరుతుందని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణగా విద్యను అభ్యసిస్తే జీవితంలో ముందుకెళ్లడం పెద్ద పనేమీ కాదు. విద్యార్థులు విలువైన సమయాన్ని వృధా చేసుకోవద్దని సూచించారు. చక్కగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకొచ్చి సమాజానికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ఈ ఏడాది పదవ తరగతిఇంటర్మీడియట్లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినులకు ప్రతిభా పురస్కారం- సేవా పురస్కారాలు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.విద్యార్థులు అవసరం మేరకే సెల్ ఫోన్ వినియోగించు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంజినప్ప పలువురు కూటమి నాయకులు ట్రస్ట్ డైరెక్టర్లు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అన్నదాతా మేలుకో..!

తాడిపత్రి, మేజర్ న్యూస్:సాగు దారులకు అందించే 11 అంకెల విశిష్ట సంఖ్యతో కూడిన గుర్తింపు కార్డు (భూ ఆధార్) పొందేందుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని వ్యవసాయ అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. తాడిపత్రి వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని తాడిపత్రి, పెద్దపప్పూరు, పుట్లూరు, యల్లనూరు, నార్పల మండలాల్లో 49,487మంది రైతులు ఉండగా ఇప్పటివరకు.. 30727 మంది రైతులు తమ పేర్ల నమోదు చేసుకున్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం అందించే అన్నదాత సుఖీభవ పథకం లబ్ధిదారులైన రైతుల వివరాలు పూర్తి చేసేందుకు అవకాశం ఉందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. భూ ఆధార్ చేయించుకోలేని రైతులకు అన్నదాత సుఖీభవ పథకంలో నగదు బదిలీ కష్టమే. గ్రామాల్లోని రైతు సేవా కేంద్రంలో ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు అందాలంటే తప్పనిసరిగా నమోదు కావాలని అధికారులు చెబుతున్నారు.

**నమోదు ఇలా..**

రైతు సేవ కేంద్రాలకు మొబైల్ నెంబరు లింక్ అయినా ఆధార్ కార్డు తీసుకెళ్లాలి. పేరు నమోదు చేసిన తర్వాత రైతు మొబైల్ కు ఓటిపి (వన్ టైం పాస్వర్డ్) వస్తుంది. దానిని నమోదు చేస్తే ఆ గ్రామంలో ఉన్న భూమి వివరాలు నమోదు చేస్తారు. తర్వాత మరోసారి ఓటీపీ వస్తుంది.. దాని నమోదు చేస్తే ప్రక్రియ పూర్తవుతుంది. ఇతర గ్రామాల్లో భూమి ఉంటే అక్కడ రైతు సేవ కేంద్రానికి వెళ్లి ఇప్పటికే నమోదు చేసుకున్న నంబర్ చెబితే దాన్లో ఆ గ్రామంలో ఉన్న భూమి వివరాలు చేరుస్తారు.

**నమోదు తప్పనిసరి**

రైతులందరూ బిజీగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. భూముల రి సర్వే కారణంగా కొన్ని గ్రామాల్లో సాంకేతిక సమస్యతో నమోదు కార్యక్రమం ఆలస్యమైంది. అన్నదాత సుఖీభవ పథకం ప్రయోజనాలు పొందాలంటే రైతులంతా పేర్లు నమోదు చేసుకోవాలి.



# రైల్వే ఓవర్ బ్రిడ్జ్ బాధితులకు మరింత ఆర్థిక సహాయం

**-పరిటాల శ్రీరామ్ ఒత్తిడితో దిగొచ్చిన అధికారులు**
**-సెంటుకు అదనంగా 4.5 లక్షలు సాయం**
**-పరిటాల శ్రీరామ్ కు పలువురు కృతజ్ఞతలు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని కదిరిగేటు రైల్వే ఓవర్ బ్రిడ్జిబాదితులకు ఎక్స్‌రేషియా అందేలా ప్రత్యేక చొరవ ఎంపిక నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పరిటాలశ్రీరామ్ ఆర్డీఓ మహేష్ ను బుధవారం పరిటాలశ్రీరామ్ కలిసి కదిరిగేటు వద్ద ఆర్ ఓబీ బాధితులకు గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అన్యాయం గురించి వివరించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ... కదిరిగేటు రైల్వే ఓవర్ బ్రిడ్జి బాదితులకు ఎక్స్రేషియా చెల్లింపులో గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో వారికి అండగా నిలిచి అప్పట్లో ఆందోళన కూడా చేపట్టామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తేవెంటనే ఎక్స్‌రేషియా పెంచి బాదితులకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చామన్నారు. గత వైసిపి అయామ్ లో బాధితులకు ఇళ్ల స్థలాలకు సరైన కొలతలు చూపకుండా ఇష్టానుసారం కొలతలు వేసి బాధితులను భయభ్రాంతులకు గురిచేసి ఇళ్లను ఖాళీ చేయాలని గత పాలకులు కుకుంజారీ చేశారన్నారు. ప్రస్తుతం తాను సంబంధిత మంత్రులతో ప్రభుత్వంతో మాట్లాడి గతంలో కన్నా ఒక్కొక్క సెంటుకు అదనంగా 4.5 లక్షల పైబడి బాధితులకు ఎక్స్ గ్రేషియా చెల్లించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా బాధితుల పక్షాన నిలబడి సహకరించిన ఆర్డీవో మహేష్ కు పరిటాల శ్రీరామ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పరిటాల శ్రీరామ్ వెంట టిడిపి పట్టణ అధ్యక్షుడు పరిచే సుధాకర్, నాయకులు ఫణి కుమార్, నాగూర్ హుస్సేన్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

**ఆరోగ్యశాఖ శాఖపై**

# సత్యన్న మార్కు

**-పదవి చేపట్టిన ఏడాదికే ఆసుపత్రుల అభివృద్ధి**
**-అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు రాతలు**
**-మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఆరోగ్యశాఖ మంత్రిగా సత్య కుమార్ యాదవ్ ఆసుపత్రుల అభివృద్ధికి కృషి చేస్తుంటే వాటిని ఓర్వలేక ఓ పత్రిక తప్పుడు రాతలు రాస్తుందని మంత్రి కార్యాలయ ఇన్చార్జి హరీష్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం హరీష్ బాబు ప్రభుత్వాసుపత్రిని సందర్శించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా పదవి చేపట్టి ఏడాదికే సత్య కుమార్ యాదవ్ ఆరోగ్యశాఖలో తనదైన మార్కును చూపిస్తున్నారన్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల సమస్యలు పరిష్కరించి అధునాతన వైద్య సదుపాయాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసపత్రులు నిర్వీర్యం అయిపోయాయని ఆయన విమర్శించారు. వైసిపి హయాంలో దివాలా తీసిన రాష్ట్రం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడిప్పుడే కోలుకుంటోందని ఇటువంటి తరుణంలో కూటమి ప్రభుత్వంపై తమ పత్రికలు లేనిపోని ఆరోపణలు చేయడం విచారకరమన్నారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన జగన్మోహన్ రెడ్డి తన హయాంలో రాయలసీమ ప్రాంతాన్నే విస్మరించారని రాయలసీమ ప్రాంతంలోని ఏ ఒక్క ఆసుపత్రి అభివృద్ధి కూడా జరగలేదన్నారు. ఇదే కరువు ప్రాంతం నుండి వచ్చిన మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారు. మంత్రి సొంత నియోజకవర్గమైన ధర్మవరం పట్టణంలో రూ.30 కోట్లతో నూతన ఆసుపత్రి భవన నిర్మాణం కోసం నిధులు తీసుకొచ్చారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు ఆసుపత్రిలో 100 పడకలు మాత్రమే ఉండగా , మంత్రిగారు 150 పడకల ఆసుపత్రిగా రూపుదిద్దారు. కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం 10 పడకల డయాలసిస్ సెంటర్ ను కూడా ఏర్పాటు చేసిన ఘనత సత్య కుమార్ యాదవ్ కే దక్కుతుందనారు. సత్య కుమార్ అంటే ఏమిటో, ఆయన చేస్తున్న అభివృద్ధి పనులు అంటే ఏమిటో ప్రజలను అడిగితే తెలుస్తుందన్నారు.

# గిరిజనుల సంస్కృతి.. సాంప్రదాయాలకు నెలవు.. జాతరలు

**-ధర్మవరం టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్**
**- ఘన స్వాగతం పలికిన గుడ్డం పల్లి తండావాసులు**

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** గిరిజనుల విశిష్టమైన సంస్కృతి, సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలలో అత్యంత ప్రాముఖ్యమైన పండుగలు, పెద్దమ్మ, మారెమ్మ జాతర్లను అన్ని వర్గాల వారు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం అభినందనీయమని.. తనను అందులో భాగస్వామిని చేయడం తన అదృష్టమని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గుడ్డంపల్లి తండాలో గిరిజనులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించి మారెమ్మ జాతరకు హాజరుకా వాలని గ్రామస్తులు కోరిక మేరకు పరిటాల శ్రీరామ్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మారెమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను విస్మరించక వారి సంస్కృతిని పరిక్షించుకుంటూ భావితరాలకు స్ఫూర్తి నిచ్చేలా గిరిజనుల ప్రతిఏటా అత్యంత భక్తిశ్రద్ధలతో మారెమ్మ జాతర నిర్వహించుకోవడం వారి సంస్కృతి పట్ల వారికి ఉన్న నిబద్ధ తను చాటుతోంద న్నారు. జాతర్ల సందర్భంగా స్థానిక దూర ప్రాంతాలలోని బంధువులు, మిత్రులను ఆహ్వానించడం అందరూ కలిసి సంతోషంగా జాతరలు నిర్వహించుకోవడం అనాదిగా సంప్రదాయంగా నిలుస్తోంది అన్నారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో గ్రామాలు పాడిపంట లతో సమృద్ధిగా ఉండి సుఖశాంతులతో మెలగాలని అమ్మవారికి పూజలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ప్రభాకర్, క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, త్రిలోక్, కోట్ల బాబి, సూర్య శేఖర రాజు, పీరా, చంద్ర, నారాయణ స్వామి, పలు గ్రామాలకు చెందిన తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# నేడు రాప్తాడు నియోజకవర్గ మినీ మహానాడు

**నసనకోట తిరుమల దేవర దేవస్థానం కళ్యాణమండపం వేదికగా మహానాడు**
**పెద్ద ఎత్తున తరలి రావాలని ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు**



**రామగిరి మేజర్ న్యూస్** నేడు రాప్తాడు నియోజకవర్గ మినీ మహానాడు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. మహానాడుకు సంబంధించిన ఏర్పాట్లపై ఎమ్మెల్యే సునీత అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో చర్చించారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి జరుగుతున్న మహానాడు కావడంతో పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వచ్చేలా చూడాలని నాయకులకు సూచించారు. రామగిరి మండలం నసనకోట తిరుమల దేవర దేవస్థానం కళ్యాణమండపం వేదికగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల ప్రకారం ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకురాలు ఆదోని కృష్ణమ్మ ఇతర ముఖ్య నాయకులు పాల్గొంటారని ఎమ్మెల్యే సునీత తెలిపారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి జరుగుతున్న మహానాడు కావడంతో నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి అన్ని విభాగాల నాయకులు కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. మహానాడు వేదికగా గత రెండేళ్లుగా జరిగిన పరిణామాలు, పార్టీ అధికారంలోకి వచ్చిన తీరు కార్యకర్తలు ఎదుర్కొన్న ఇబ్బందులు వంటి అంశాల గురించి చర్చించనున్నట్లు చెప్పారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డు, కండువా ధరించి ఈ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. భవిష్యత్తులో పార్టీని మరింత బలోపేతం చేసే విధంగా మహానాడు వేదికగా నిర్ణయాలు తీసుకోనున్నట్లు ఎమ్మెల్యే సునీత తెలిపారు.

# బత్తలపల్లి బైపాస్ వద్ద ఇసుక వాహనాల తనిఖీ

**-సేఫ్టీ పాటించాలని ఎస్సై సోమశేఖర్ సూచన**



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** బత్తలపల్లి ఎస్సై సోమశేఖర్ బుధవారం బత్తలపల్లి బైపాస్ వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఇసుక రవాణా చేస్తున్న పలు వాహనాలను నిలిపి, వాటికి సంబంధించిన అనుమతి పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

అనంతరం, ఎస్సై సోమశేఖర్ ఇసుక వాహనదారులకు కీలక సూచనలు చేశారు. ఇసుకను తరలించేటప్పుడు తప్పనిసరిగా దానిపై గుడ్డ కప్పుకోవాలని ఆదేశించారు. అలా చేయని పక్షంలో, వెనుక వస్తున్న వాహనదారుల కళ్ళలో ఇసుక పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. భవిష్యత్తులో ఎవరైనా ఇసుకను తరలించేటప్పుడు భద్రతా నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని, జరిమానా విధిస్తామని ఎస్సై సోమశేఖర్ స్పష్టం చేశారు.

# పీఎంకేవీవై ఆధ్వర్యం లో ఉచిత కంప్యూటర్ శిక్షణ




**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యం లో స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్కళాశాల లో స్కిల్ హబ్ను ఏర్పాటుచేయడం కళాశాల ప్రిన్సిపాల్ సురేశ్ బాబు బుధవారం చెప్పారు. ఇందులో జూన్ 1వతేదీ నుంచి మిస్ డేటా అనాలిస్ట్ ఫైనాన్సియల్ సర్వీస్ కోర్సును ప్రారంబించడం జరుగుతుంది. ఇందుకు పదవతరగతి, ఇంటర్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసి ఆసక్తి కల్గిన యువతీ యువకులు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 9182288465 నెంబర్లకు లేదా ప్రభుత్వపాలిటెక్నిక్‌లలో సంప్రదించాలని సూచించారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి



**ధర్మవరం మేజర్ న్యూస్:** మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 34వ వర్ధంతివేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కళాజ్యోతి సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటాన్ని ఏర్పాటుచేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవను కొనియాడారు. కావున రాజీవ్ గాంధీ అడుగుజాడల్లో నడుద్దామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కలీమ్, మునాఫ్, టిప్పుసుల్తాన్, మురళీ, తహీర్, రాజు ఉన్నారు.

# వారపు సంత 5గంటలకు ముగించుకోవాలి

**- ఎస్సై రమేష్ బాబు**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** ప్రతి గురువారం వారపు సంత జరగడం మామూలే అని అయితే నేడు గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా ఉదయం నుండి బయలు ఆంజనేయస్వామి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిమిత్తం సాయంత్రం 4గంటల నుండి హనుమాన్ జయంతి శోభాయాత్ర పట్టణ పురవీధుల గుండా నిర్వహిస్తున్నారు కాబట్టి 5 గంటలకు వారం సంత మార్కెట్ ముగించుకోవాలని సంతలో నిర్వహించబోతున్న వ్యాపారస్తులకు ఈ సందర్భంగా తెలియజేశారు. వ్యాపారాలు ముగించుకొని హనుమాన్ జయంతి శోభాయాత్రకు సహకరించాలని ఈ సందర్భంగా సొంత వ్యాపారాలకు తెలియజేశారు.

# ప్రతి ఒక్కరూ అప్రమత్తతతో ఉండాలి : సీఐ

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న, గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తున్న ప్రతి ఒక్కరూ అప్రమత్తతో మెలిగి పోలీసులకు సమాచారం అందించాలని బుధవారం మండల పరిధిలోని సానేవారిపల్లె లో నిర్వహించిన కార్డెన్ చర్చ్ కార్యక్రమంలో రూరల్ సీఐ శ్యామా రావు ప్రజలకు సూచించారు. జిల్లా ఎస్పీ రత్న సూచనల మేరకు తాడిమర్రి, ముదిగుబ్బ మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన పెద్దకోట్ల, సానివారి పల్లి గ్రామాలలో నాకా బంది నిర్వహించి, ఇరువర్గాలకు చెందిన ఇళ్లను గడ్డివాములు, పరిసర ప్రాంతాలను నిశితంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామ సభలో మాట్లాడుతూ ప్రజల అమాయకత్వాన్ని, భయాలను ఆసరా చేసు కొని త్వరితగతిన పెద్ద ఎత్తున డబ్బు సంపాదించే మార్గాలం టూ, వారి బంధువులు ఆపదలో పడతా రంటూ, బెదిరించడం, బహుమతి గెలుచుకున్నారని, బ్యాంకు ఖాతాలు లాక్ అయ్యా యని తదితర కారణాలు చూపుతూ గుర్తుతెలియని సైబర్ నేరగాళ్లు సొమ్ములు ఖాళీ చేస్తున్నారని , పలువురు ఇటువంటి



సంఘటనలు ఎదుర్కొన్నారని, ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు చేసే ఇటువంటి ఫోన్ కాల్ భారీన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. గ్రామాలలో గుర్తుతెలియని ఆదాంతకులు సంచరిస్తున్న, అసాంఘిక, శాంతిభద్రతలకు వివాదం కల్పించే పనులు చేపడుతున్న తమ దృష్టికి తేవాలన్నారు. అలాగే గ్రామం లోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలిపిన వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తాడిమర్రి, పట్నం ఎస్సైలు కృష్ణవేణి, రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతుల విద్యార్థుల కోసం సర్వే



కదిరి, మేజర్ న్యూస్ :ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష పథక సంచాలకులు ఆదేశాల మేరకు బడి ఈడు ప్రత్యేక విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులు పాఠశాల లోకి చేర్పించుటకు మండల స్థాయి లోని భవిత సెంటర్ ఉపాధ్యాయులు బుధవారం సర్వే చేపట్టారు. కదిరి మండలం లోని గంగిరెడ్డి పల్లిలో కదిరి మండల విద్యాశాఖ అధికారులు ఓబుల రెడ్డి ఈ సర్వేలో పాల్గొని బడి ఈడు ప్రత్యేక విభిన్న ప్రతిభావంతులు విద్యార్థుల అందరినీ బడిలో చేర్పించాలి అని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వం ద్వారా వారికి అందే సదుపాయాలు కల్పిస్తామని పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సర్వే లో కదిరి మండలం భవిత సెంటర్ ఉపాధ్యాయులు అన్వేష్, సౌజన్య పాల్గొన్నారు.

## కడప జోన్ అదనపు సంయుక్త కార్యదర్శిగా సురేంద్ర



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి ఆర్టీసీ డిపోలో కండక్టర్ గా విధులు నిర్వహిస్తున్న పాలెం సురేంద్ర కు కడప జోన్ నందు అదనపు సంయుక్త కార్యదర్శి గా నియమితులయ్యారు. ఈ మేరకు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసరావు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. కడప జోన్ నాయకుడిగా ఎన్నికైన సురేంద్ర గతంలో కదిరి,ధర్మవరం డిపో లలో కోశాధికారి పనిచేసే, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో సఫలీకృతుడయ్యారు. తనకు ఇచ్చిన ఈ పదవి కి న్యాయం చేస్తానని సురేంద్ర తెలిపారు. తనకు జోన్ లో స్థానం కల్పించినందుకు జోనల్ కార్యదర్శి ఎం.చెన్నారెడ్డికి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.వి. రమణకు, కదిరి డిపో అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణ, బైరిశెట్టి లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంపీ మిథున్ రెడ్డిని కలిసిన నాయకులు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : వైస్సార్సీపీ ఎంపీ, ఉమ్మడి జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ మిథున్ రెడ్డి పార్టీ సమావేశం కోసం బుధవారం ఉదయం అనంతపురం కు వెళ్తుండగా నల్లచెరువు లో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ ఎం. రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ మిథున్ రెడ్డి కి ఘనస్వాగతం పలికారు. ఎంపీ మిథున్ రెడ్డికి దుశ్శాలువ కప్పి కప్పి, పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీ గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, కే.రమణా రెడ్డి, గోవింద్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ టెంపుల్ చైర్మన్ ఆనంద్ రెడ్డి, హైటెక్ రమణ, ఆనంద్ రెడ్డి, రమణారెడ్డి, మాజీ సింగల్ డైరెక్టర్ జొన్న ఆదిమూర్తి, శ్రీకంఠ రెడ్డి, మంజునాథ్, మహేశ్వర్ రెడ్డి, సలీం, ఖాదర్ వలీ, బికారి సాబ్ లతోపాటు పలువురు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతికి ఏర్పాట్లు



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మండలంలోని ప్రసిద్ధి చెందిన కోటకొండ ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం జరిగే హనుమాన్ జయంతి వేడుకలు ఆలయం ముస్తాబ్ చేశారు. కోటకొండ తో పాటు మల్లెపల్లి తిమ్మాపురం గ్రామాల్ల హనుమాన్ జయంతి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ఆచరించనున్నారు.

## ఫ్యాక్షన్ గ్రామంలో సోదాలు



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఫ్యాక్షన్ గ్రామమైన చిన్నవడు గూరులో బుధవారం పోలీసులు సోదాలు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గ్రామంలో ఉన్న అనుమానితుల ఇళ్లలోను ఫ్యాక్షన్ నాయకుల ఇళ్లతో పాటు గడ్డివామి ఇతర ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఎస్సై ఆంజనేయులు తన సిబ్బందితో గ్రామంలో ర్యాలీ ప్రదర్శన చేపట్టి ప్రజలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి ఎవరు ఫ్యాక్షన్ గొడవలకు వెళ్లకుండా ప్రశాంతంగా జీవనం సాగించాలని కోరారు.

## రోడ్డును పరిశీలించిన తెదేపా మాజీ ఎమ్మెల్సీ..



రొళ్ల మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా రొళ్ల మండల పరిధిలోగల గుడ్డగుర్కి, గొల్లహట్టి రోడ్లు అకాల వర్షాలకు దెబ్బ తిని విరిగిపోయిన రోడ్లను పరిశీలించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి. అనంతరం ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజలకు వాహనదారులకు విరిగిపోయిన రోడ్ల ద్వారా ఎలాంటి ప్రమాదాలు గానీ ఇబ్బందులు గాని జరగకూడదని వెంటనే అధికారులు స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆత్మీయ పలకరింపు



మడకశిర, మేజర్ న్యూస్ : తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో బుధవారం మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని మడకశిర మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జయ పద్మ హనుమంతరాయప్ప కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశారు. తొలుతగా జయ పద్మ హనుమంత రాయప్ప ను ఆయన ఆప్యాయంగా ప లకరిస్తూ, కుటుంబ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నియోజకవర్గ తాజా రాజకీయ పరిస్థితులను మాజీ సీఎం జగన్ వారిని అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో పార్టీని పటిష్టం చేసి మడకశిర నియోజకవర్గంలో పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి వారికి సూచించారు.

## సేవ్ ఆర్‌డిటి భారీ ర్యాలీ

### – నల్ల బ్యాడ్జిలతో నిరసన డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి



గుడిబండ,మేజర్ న్యూస్ : గుడిబండలో బుధవారం స్థానిక సర్పంచ్ జిబి కరుణాకర్ గౌడ్ ఆధ్వర్యంలో సేవ్ ఆర్‌డిటి, బచావో అర్‌డిటి అంటూ ప్రజలు భారీ ఎత్తున ర్యాలీ చేపట్టారు. నల్ల బ్యాడ్జిలతో కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆర్‌డిటిని కాపాడాలంటూ స్థానిక డెప్యూటీ తహసీల్దార్ కల్యాణ చక్రవర్తికి వినతిపత్రం అందజేశారు.అనంతరం అక్కడి నుంచి బస్సు స్టాండ్ వరకు ఆర్‌డిటి కి మద్దతుగా నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడిబండ సర్పంచ్ జీబీ కరుణాకర్ గౌడ్, దళిత సంఘాల నాయకులు బిఎచ్ రాయుడు,మాజీ ఎంపీపీ ఎల్‌కె నరసింహప్ప, మంజవనడుకు సిద్దేశ్వర,మడకశిర రఘునాథ్, మండలంలోని ప్రజా ప్రతినిధులు, అన్ని పార్టీలకు చెందిన నాయకులు, మహిళలు, యువకులు పేద ప్రజలు పాల్గొన్నారు.

## యోగా శిక్షణ తరగతులు



నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రఘునాథ్ గుప్తా ఆధ్వర్యంలో బుధవారం కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది కి, యోగా శిక్షణ తరగతులు నిర్వహించారు. సిబ్బంది తో పలు రకాల ఆసనాలు వేయించారు. ఎంపీడీఓ మాట్లా డుతూ యోగ ద్వారా మానసికంగా, ఆరోగ్యంగా ఉండవచ్చని, ఉన్నత అధికారులు ఆదేశాలు మేరకు జూన్ 21 వరకు సిబ్బంది కి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈవో ఆర్ డి శకుంతల, ఏపీ ఓ మంజునాథ, కార్యదర్శులు గంగాధర్, నరేష్, సురేఖ, నరసింహులు, వ్యవసాయ శాఖ సిబ్బంది శ్రీవాణి లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## దొడ్ల డెయిరీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం



లేపాక్షి, మేజర్ న్యూస్ : లేపాక్షి మండలం బసవన్న పల్లి గ్రామంలో బుధవారం దొడ్ల డైరీ లిమిటెడ్, లేపాక్షి సి సి వారి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రోకర్మెంట్ స్టేట్ హెడ్ కే. యుగంధర్ రెడ్డి, పశు వైద్యాధికారి గంగాధర్ పాల్గొని, రైతులకు ఏ సమయంలో ఏ వైదం చేయించాలి, కొన్ని కొన్ని వ్యాధులకు నివారణ పై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా పశువై చికిత్సలు గర్భ ఇందులో భాగంగా పసువు చికిత్సలు గర్భకోశం వ్యాధులకు చికిత్స వ్యాధి నిరోధక టీకాలు నత్తల నివారణ మందు పంపిణీ పశు వైద్య నిర్ధారణ పరీక్షలు శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన సదస్సు బలహీనంగా ఉన్న పశువులకు కాల్షియం అందజేసి రైతులందరికీ ఎప్పుడు దొడ్ల డైరీ లిమిటెడ్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో అనంతపురం ఏరియా మేనేజర్ ఈ.మల్లికార్జున, యూనిట్ ఇన్చార్జి జి.సి.జయ రామిరెడ్డి, సూపర్వైజర్ పి. కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా బ్రహ్మారథోత్సవం

### – వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్ప, రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డికి ఆహ్వానం

మడకశిర మేజర్ న్యూస్:. స్థానిక పట్టణంలోని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి నివాసం వద్ద బుధవారం చందకచర్ల గ్రామ పంచాయితీ వైఎస్ఆర్సిపి నాయకులు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలకప్పను అదే విధంగా వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మండల పరిధిలోని చందకచర్ల గ్రామంలో ప్రసిద్ధి చెందిన ఆంజనేయ స్వామి దేవస్థానంలో గురువారం హనుమాన్ జయంతి ఉత్సవాలలో భాగంగా శ్రీ సీతారాముల కళ్యాణం అదే విధంగా బ్రహ్మారథోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ఈ శుభ కార్యక్రమానికి హాజరుకావాలని నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈ రలక్కప్ప ను, రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డికి ఆహ్వాన పత్రిక ను నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, విశాలాంధ్ర రిపోర్టర్ తిమ్మరాజు, దివాకర్, గిరి, శివరాజు, శశి, విజయ్ కుమార్,2వ వార్డ మెంబెర్ బాలు, సుబ్బారాయుడు, హరి, మారుతీ ప్రసాద్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# పెనుకొండలో అంబరాన్నంటిన మినీ మహానాడు మహోత్సవం

## - మినీ మహానాడులో పలు కీలక అంశాలపై తీర్మానాలు

## - అమృత్ పథకం ద్వారా పెనుకోండ మున్సిపాలిటీలో ఇంటింటికి తాగునీరు -మంత్రి సవితమ్మ

**పెనుకొండ మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మినీ మహానాడు లో భాగంగా బుధవారం పెనుకొండలో మిని మహానాడు రాష్ట్ర బిసి సంక్షేమం,చేనేత జౌళి శాఖా మంత్రి సవితమ్మ గారి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా హిందుపురం ఎంపి బికె పార్థసారథి పెనుకొండ నియోజకవర్గ పరిశీలకులు నరసింహం -ావు జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు..స్థానిక ఎన్టిఆర్ సర్కిల్ ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు .అనంతరం నాయకులు కార్యకర్తలతో కలిసి ర్యాలీగ తెదెపా శ్రేణులను అత్యాహ పరుస్తు తేదేపా కార్యాలయంకు వెళ్ళారు,అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించి,జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం ఇటీవల మరణించిన తెలుగుదేశం పార్టీ నాయకులకు వీర జవాన్ మురళినాయక్ కు నివాళి అర్పించారు, అనంతరం మంత్రి సవిత మాట్లాడూతు వైసిపి హయంలో దోచుకో దాచుకో, పంచుకో అనే సంస్కృతికి తెర లేపారని,ప్రజలు ఎమైపోతె ఎంతి మనం బాగుండాలనే ధోరణి అవలంభించారన్నారు.



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా వైసిపి ఐదేళ్ళలో చేయలేని అభివృద్ధి కూటమి ప్రభుత్వం కేవలం పది నెలల్లో పూర్తి చేసిందన్నారు,గత పాల కుల నిర్లక్ష్యం వలన పెనుకొండ అస్తవ్యస్తం అయ్యిందని ,ఎన్నో పరిశ్రమలు వెళ్ళిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేసారు,గతంలో వలస పక్షులు ఇక్కడకు రావడం,దొరికింది దోచుకోవడం తరువాత పారిపోవడం జరిగేదని,వైసిపి మంత్రిగా ఉన్న కూడా పెనుకొండలో అభివృద్ధి శూన్యంగా ఉండన్నారు, తాను మంత్రిగ ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుండి పెనుకోండ నియోజకవర్గం వ్యాప్తంగా నూతన రోడ్లు,డ్రయినేజీలు,సిసి రోడ్లు,బోర్లు వేయించామని,అమృత్ పథకం ద్వారా పెనుకోండ మున్సిపాలిటీ లో 100 కోట్లతో ఇంటింటికి



తాగునీరు అందిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే మెగా డియస్సి ఫైల్ మీద సంతకం చేసిన ఘనత చంద్రబాబిది అన్నారు, తెదెపా కోసం కష్టపడి పని చేస్తున్న ప్రతి ఒక్కరికి తను అండగా ఉంటానని,వైసిపి ప్రభుత్వంలో తన మీద తో పాటు ఎంతో మంది తేదేపా నాయకులూ,కార్యకర్తల పై తప్పుడు కేసులు పెట్టారని విటికి భయపడకుండా నా వెంట నిలిచిన ప్రతి ఒక్క కార్యకర్తకు తల వంచి ధన్యవాదాలు తెలుపుతున్నా అన్నారు,అనంతరం మిని మహానాడుకు వచ్చిన తేదేపా శ్రేణులకు మంత్రి సవిత గిఫ్ట బాక్సులు అందించారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గము నుండి సీనియర్ నాయకులు వేలాదిమంది కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్

ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116


# నియోజవర్గ అభివృద్ధే ధ్యేయంగా మినీ మహానాడులో టిడిపి పలు తీర్మానాలు...

గార్లదిన్నె మేజర్ న్యూస్ : జెండా మోసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ. గార్లదిన్నెలో కొనసాగిన నియోజవర్గ టీడీపీ మిని మహానాడు పసుపుమయంగా సాగింది. తెలుగుదేశం పార్టీ నిర్వహించే మహానాడు టీడీపీ కార్యకర్తలకు కొండంత పార్టీ బలం ,వారికి పూర్తి భరోసా,నమ్మకాన్ని కలిగించే కార్యక్రమం అన్నారు. మండల కేంద్రంలోని టీ కన్వెన్షన్ కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన మినీ మహా నాడు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ కేశవరెడ్డి, దిశభ్య కమిటీ సభ్యుడు ఆలం నరస నాయుడు, నియోజకవర్గ అబ్జర్వర్ పర్వీన్ తాజ్ పాల్గొన్నారు. సింగనమల నియోజకవర్గం మినీ మహానాడు ఎంతో అట్టహాసం గా వైభవంగా సాగింది. స్వర్గీయ నందమూరి



తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి. జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి మాట్లాడుత -ూ... నియోజకవర్గ ప్రజల కోసం నిరంతరం ముందుండి సేవలు అందిస్తానని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంతో బాధ్యతగా పనిచేసి నియోజకవర్గాన్ని ఏపీలో అగ్రగామిగా నిలబెట్టేలా పనిచేస్తానన్నారు.టీడీపీ అంటే అభివృద్ధి. సంక్షేమానికి పెట్టిన కోటాని పార్టీ నేతలు, కార్యకర్తలు అదే స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తున్నారు. ప్రజలే దేవుళ్లుగా పనిచేస్తున్న ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం అన్నారు. అన్న ఎన్టీఆర్. సంక్షేమాన్ని అందిస్తే.. సీఎం చంద్రబాబు అభివృద్ధిని రాష్ట్రానికి అందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అనంతపురం బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య, కాటసాని రామలింగారెడ్డి,గాంధ్ల విశాలాక్షి మండల కన్వీనర్ పాండు, గేట్ కృష్ణారెడ్డి, డిసి చైర్మన్ చంద్రశేఖర్, చల్లా నాగరాజ, బాలకృష్ణ, అనంతనేని చౌదరి ఓబులేష్ నాయుడు, సామల మధు, మాజీ మండల కన్వీనర్ గొరుకటి వెంకటేష్, గుత్తా హరి, మాజీ జెడ్పిటిసి శాలిని , చిదంబర దొర, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా వ్యాప్తంగా కార్డెన్ సెర్చ్

### - జిల్లా ఎస్పీ పి.జగదీష్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నేరాల నియంత్రణే ధ్యేయంగా జిల్లా వ్యాప్తంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. ఈనేపథ్యంలో జిల్లాలోని పలు సమస్యాత్మక గ్రామాలు/కాలనీలలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించి విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఫుట్ పెట్రోలింగ్, గ్రామస్తులతో సమావేశాలు నిర్వహించి వివిధ అంశాలపై అవగాహన చేశారు.అంతేకాకుండా... రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు మరియు పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక నిఘా వేసి ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. గ్రామాలలో బెల్టు దుకాణాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయా గ్రామాలలో ప్రజలకు సూచించారు. కర్నాటక మద్యం, నాటు సారా, గుట్కా నియంత్రణ కోసం అనుమానితుల/ పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో... పశువుల పాకలు, గడ్డి వాము ప్రాంతాలు, దుకాణాలు, బడ్డీ కొట్లల్లో క్షుణ్ణంగా తనిఖీలు కొనసాగించారు. అక్రమ మద్యం జోలికెళితే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. పాత కేసుల్లో నిందితులతో సమావేశమై పాత పంథా కొనసాగించకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. బెల్టు దుకాణాలు నిర్వహించి మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని పోలీసులు ఆయా గ్రామాలలో హెచ్చరించారు.

## భారత సైనికుల సేవలకు గౌరవంగా ఎస్ఆర్ఐటి కళాశాల రూ.10 లక్షల విరాళం



గార్లదిన్నె మేజర్ న్యూస్ : దేశ రక్షణ కోసం నిరంతరం ప్రాణాలను తృణప్రాయంగా భావించి సేవలందిస్తున్న భారత సైనికుల పట్ల కృతజ్ఞతగా, అనంతపురంలోని శ్రీనివాస రామానుజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తరపున రూ. 10,00,000/- (పది లక్షల రూపాయలు) విరాళాన్ని భారత సైన్యానికి అందజేశారు.ఈ విరాళం ముఖ్యంగా ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ సమయంలో భారత సైనికులు ప్రదర్శించిన సాహసానికి, త్యాగానికి గుర్తింపుగా అందించబడింది. ఈ సందర్భంగా, ఎస్ఆర్ఐటి కళాశాల ఛైర్పర్సన్ జొన్నలగడ్డ పద్మావతి (మాజీ ఎమ్మెల్యే) మరియు వైస్ చైర్మన్ డాక్టర్ ఎం. రంజిత్ రెడ్డి కలిసి, ఈ విరాళాన్ని హైదరాబాద్‌లోని తెలంగాణ %a% ఆంధ్ర సబ్ ఏరియాకు చెందిన ప్రముఖ సైనికాధికారులు బ్రిగేడియర్ నంజుండేశ్వర ఎన్.వి. , కర్నల్ వి. సురేష్ గౌడ్ సమక్షంలో అందజేశారు.

ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ “దేశ రక్షణ కోసం పనిచేసే ప్రతి సైనికుడికి మనం రుణపడి ఉంటాం. ఈ విరాళం మా కళాశాల తరపున అర్పించిన ఒక చిన్న నివాళి మాత్రమే. విద్యాసంస్థలుగా మేము యువతలో దేశభక్తిని పెంపొందించాలి. మన విద్యార్థుల్లో జాతీయ స్పృహ కలిగించడమే మమ్మల్ని ముందుకు నడిపించే లక్ష్యం. ఇది కేవలం ఆర్థిక సహాయం కాదు మనం భారత సైన్యానికి, వారి కుటుంబాలకి పక్కన నిలిచామనే భరోసా. ఈ చర్య ద్వారా యువతలో దేశపట్ల బాధ్యతను కలిగించడమే మా లక్ష్యం” అని తెలిపారు.

## న్యాయ సేవా సదన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### - ఉపాధి హామీ కూలీలకు జిల్లా జడ్జి రాజశేఖర్ సూచన



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు.. ఏదైనా సమస్య వచ్చినా... బిల్లుల్లో అన్యాయం జరిగినా జిల్లా న్యాయ సేవ సదన్ ను సంప్రదించి సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవా సదన్ జడ్జి రాజశేఖర్ సూచించారు. బుధవారం మండల పరిషత్ సమావేశ కార్యాలయంలో ఉపాధి హామీ కూలీలకు న్యాయ సేవ సదన్ అందిస్తున్న సేవలు గురించి జడ్జి రాజశేఖర్ క్షుణ్ణంగా వివరించి అవగాహన కల్పించారు. ఉపాధి హామీ పనులు చేసే కూలీలకు క్షేత్రస్థాయిలో పనిచేసే ప్రాంతాలలో, బిల్లుల చెల్లింపులు అన్యాయం జరిగిన న్యాయ సేవ సదన్ ను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపీడీవో పి దివాకర్ , అసిస్టెంట్ లేబర్ కమిషనర్ లావణ్య ,ఏవో శ్రీనివాస్ , ఉపాధి హామీ ఏపిఒ నాంచారమ్మ, డిప్యూటీ తహసిల్దార్, ఉపాధి హామీ సిబ్బంది ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి మినీ మహానాడును జయప్రదం చేద్దాం..

పుట్టపర్తి. మేజర్ న్యూస్: ఈనెల 24వ తేదీ శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లో జరిగే జిల్లా స్థాయి తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు ను జయప్రదం చేద్దామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు అంజన్న ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మంత్రి తో పాటు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సబిత మాట్లాడుతూ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో నియోజవర్గ స్థాయి మినీ మహానాడులు పూర్తి అయ్యాయని, ఈనెల 24న పుట్టపర్తిలో జిల్లాస్థాయి మినీ మహానాడు ను ఆర్భాటంగా నిర్వహిద్దాం అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీ, ఇతర ప్రజా ప్రతినిధులు హాజరవుతారన్నారు. జిల్లాస్థాయి మినీ మహానాడు నిర్వహించడానికి అవసరమైన స్థలాన్ని పరిశీలిస్తున్నామని, జిల్లా స్థాయి మినీ మహానాడుకు అన్ని నియోజవర్గాలకు చెందిన పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈనెల 27 నుంచి 29 వరకు కడపలో జరిగే మహానాడుకు పెద్ద సంఖ్యలో నాయకులు తరలి వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు లాయర్ రాజశేఖర్, సామకోటి ఆదినారాయణ, శ్రీరామ్ రెడ్డి తో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి



కదిరి, మేజర్ న్యూస్: భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతిని బుధవారం కాంగ్రెస్ పార్టీ కదిరి ఇంచార్జ్ కె ఎస్ షానవాజ్ ఆధ్వర్యంలో ఆయన కార్యా లయం నందు ఘనంగా నిర్వహించారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేఎస్ షానవాజ్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ హయాంలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో గొప్ప గొప్ప సంస్కరణలు ప్రవేశపెట్టారని, నవీన భారతదేశంలో టెక్నాలజీని పరిచయం చేయడం జరిగిందని పేర్కొన్నారు. భారతదేశ ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడంతో పాటు దేశాన్ని ప్రగతి బాటలో నడిపించారని కొనియాడారు. 40 సంవత్సరాల లోనే ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దేశానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని తెలిపారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ భారత దేశానికి ప్రధానిగా బాధ్యతలు చేపడతారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రాజీవ్ గాంధీ ని దేశ ప్రజలు పూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అల్లా ప్రకాష్ ,డిసిసి ఉపాధ్యక్షులు నాగభూషణం నల్లచెరువు కన్వీనర్ బాబు, జైనుల్లా, జబీబుల్లా ,రూరల్ మండల అధ్యక్షుడు నాగేంద్ర ,రవి, జునైద్ నాగరాజు, ఎన్ఎస్ యుఐ నాయకులు ఫయాజ్, నారాయణ, షబ్బీర్, రమణ పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల సీనియార్టీ జాబితాలో తప్పులను సరి చేయాలి..

### - పిఆర్‌టియు డిమాండ్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులలో భాగంగా అనంత పురం జిల్లా ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల సీనియార్టీ జాబితాలో అనేక తప్పిదాలు జరిగినట్లు పదేపదే ఉపాధ్యాయులు ,ఉపాధ్యా య సంఘాలు డిఈఓ కార్యాలయం దృష్టికి తీసుకురావడం జరిగింది. కానీ ఇప్పటివరకు జాబితాలో ఎటువంటి సవరణలు జరపలేదు. అందువలన ప్రభుత్వం ప్రకటించిన ప్రస్తుతం పదోన్నతుల షెడ్యూల్ లోపల ఈ తప్పులను సవరించి నూతన సీనియార్టీ జాబితా జాబితాను విడుదల చేయాలని పి ఆర్ టి యు సంఘ పక్షాన రాష్ట్ర కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీ సత్య సాయి జిల్లా ప్రధాన కార్యదర్శి టి చంద్రశేఖర్ రెడ్డి అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు ని కలిసి ఉదాహరణలతో జరిగిన తప్పిదాలను సాక్షాలతో చూపించి వీటిని సవరించవలసిందిగా సంఘపక్షాన కోరారు. అంతేకాక వివిధ రకాల జాబితాలను వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీరాములు, హరి ప్రసాద్ రెడ్డి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

# స్కూల్ పునర్వ్యవస్థీకరణ పేరిట ప్రభుత్వ పాఠశాలలను కూల్చే కుట్రను ఏఐడీఎస్ఓ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : - సామాన్య పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే పాఠశాల పునర్వ్యవస్థీకరణ విధానాన్ని వ్యతిరేకిస్తూ ఏ ఐ డి ఎస్ ఓ రాష్ట్ర కార్యదర్శి ఇ. మహేష్ క్రింది ప్రకటనను విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యా రంగంలో వచ్చే విద్యా సంవత్సరం 2025 - 2026 నుండి నూతన విద్యా ప్రణాళిక అమలుకు నడుము కట్టింది. ఇప్పటివరకు రాష్ట్రంలో ఎక్కడే గాని నూతన ప్రభుత్వ పాఠశాలలను ప్రారంభిస్తామనిగాని, ప్రభుత్వ పాఠశాల విద్యను పరిరక్షించడం కొరకు బడ్జెట్లో 30% నిధులు కేటాయిస్తామని గానీ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కొరకు ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తామని గాని, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులు చేరే విధంగా చర్యలు తీసుకుంటామని గానీ, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల పోస్టులను యుద్ధ ప్రాతిపదికన నియమిస్తామని గాని కూటమి ప్రభుత్వం చెప్పడం లేదు.

గతంలో విలీనమైన పాఠశాలలను పునః ప్రారంభిస్తున్నట్టు సర్క్యులర్లను జారీ చేయలేదు. ఒకవైపు జీవో నంబర్ 117 రద్దు చేస్తామని చెబుతూనే మరోవైపు జీవో నంబర్ 19, జీవో నెంబర్ 21 లను కూటమి ప్రభుత్వం తీసుకుని వచ్చారు. గతంలో అధికారంలోకి రాక మునుపు తెలుగుదేశం పార్టీ నూతన జాతీయ విద్యా విధానం-2020 అమలు నోచుకోగా విలీనం పేరుతో మూతబడిన ప్రభుత్వ పాఠశాలలను పునఃప్రారంభిస్తామని తెలియజేశారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని చెప్పారు. నేడు అధికారంలోకి వచ్చినప్పటికీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలమయ్యింది. ఎన్ ఈ పి-2020 ను నేటికీ కొనసాగిస్తూ వీటికి కొన్ని సవరణలు చేసి 9 రకాలుగా పాఠశాల విద్యా వ్యవస్థను విభజించడం వలన విద్యా ప్రమాణాలు మెరుగు పడవు మరియు దీని కారణంగా మరింతగా పాఠశాల విద్యా వ్యవస్థలో గందరగోళాలు సృష్టించబడతాయి. పాఠశాల విద్యలో గత ప్రభుత్వం చేసిన నష్టానికి ఇది సవరణలతో కూడిన కొనసాగింపే కానీ, నష్టాన్ని పూడ్చే సంస్కరణలు కాదు. నేటి కూటమి ప్రభుత్వం తెచ్చే ఈ మార్పులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న మౌలిక సమస్యలను పరిష్కరించేందుకా? మరింత ఉధృతం చేసి విద్యార్థులకు విద్యను దూరం చేయడానికా? అని ప్రశ్నించారు. ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతులు లేని కారణంగా ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గింది. ఉపాధ్యాయులుకు బోధనేతర పనులు ఎక్కువ అయ్యాయి. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు విద్య రాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. వాటిని పరిష్కరించేందుకు కృషి చేయకుండా, ప్రభుత్వ విద్యను బలపరచకుండా కేవలం పేర్లు మార్చితే సమస్యలు పరిష్కారం కావు. ఇప్పుడున్న అంగన్వాడీ, ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, హై స్కూల్ లను రీస్ట్రక్చర్ చేయడానికి బలమైన కారణాలు ఏమీ లేదు. ఈ చర్యల ద్వారా పాఠశాలలు మూతపడతాయి. సామాన్య విద్యార్థులకు విద్య దూరం అవుతుంది. మరోవైపు సామాన్యులు తప్పక ప్రైవేట్ విద్యా సంస్థల వైపు పంపడం జరుగుతుంది. డబ్బుఉన్నవాళ్లు చదువుతారు, లేనివారు చదువు మానేసే పరిస్థితికి నెట్టవేయబడతారు. మరోప్రక్క ఉపాధ్యాయులకు కూడా పని ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. కావున ప్రభుత్వం వెంటనే ఈ చర్యలు ఆపాలని డిమాండ్ చేస్తున్నాము. విద్యలో మార్పులకు సంబంధించి ప్రభుత్వం విద్యావేత్తలు, అధ్యాపకులు, తల్లిదండ్రులను,విద్యార్థులతో చర్చించి మార్పులు చేపట్టాలని ఏఐడీఎస్ఓ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది.

# మెస్ బిల్లుల వ్యవహారంలో ప్రిన్సిపల్ హస్తం ఏమైనా ఉందా??

- స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడానికి వెనుకడుగు వేస్తున్న మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్
- వైద్య రాష్ట్ర శాఖ డిఎంఈ నుంచి ఆదేశాలు వచ్చిన వాటిని తుంగలో తొక్కుతున్న మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్
- ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థుల మెస్ బిల్లులు దాదాపు 20 లక్షలకు పైగా స్వాహా చేసిన వారిపై గత కొన్ని రోజుల నుంచి విచారణ జరిగితే నిన్నటి రోజున వైద్య రాష్ట్ర శాఖ నుంచి డిఎంఈ నరసింహ గారు విచారణ జరిపి ఖచ్చితంగా మెస్ బిల్లులు కాజేచేసారని తేలడంతో అకౌంటెంట్ పైన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఆదేశాలను పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపాల్ పై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవనం నందు ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కుల్లాయిస్వామి మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో విద్యార్థుల మెస్ బిల్లుల గందరగోళంలో నిన్నటి రోజున వైద్య రాష్ట్ర శాఖ నుంచి విచారణ కోసం మెడికల్ కళాశాలకు విచ్చేసి మధ్యాహ్నం వరకు విచారణ జరిపి విచారణలో విద్యార్థుల మెస్ బిల్లులు మాయ జరిగిందని, విద్యార్థుల మెస్ బిల్లులు కాజేసిన వారిపైన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రాష్ట్ర శాఖ నుంచి ప్రిన్సిపాల్‌కి ఆదేశాలు జారీ చేసిన ఆదేశాలను పాటించకుండా పోలీస్ స్టేషన్కు వెళ్లి మెస్ బిల్లులు కాల్ చేసిన వారిపై ఫిర్యాదు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు, ఈ మెస్ బిల్లుల 20 లక్షలకు పైగా వ్యవహారంలో ప్రిన్సిపల్ హస్తం ఏమైనా ఉందా, ప్రిన్సిపాల్ హస్తం లేకుంటే ఎందుకు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయకుండా నిర్లక్ష్యంగా ఉంటున్నారని పేర్కొన్నారు.. వైద్య రాష్ట్ర శాఖ ఆదేశాల తో ప్రిన్సిపాల్ గారు తక్షణమే పోలీస్ స్టేషన్లో విద్యార్థుల మిస్ బిల్లులు కాజేసిన వారిపైన కంప్లైంట్ నమోదు చేసి డబ్బులు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్ నగర కోశాధికారి నాని సహాయ కార్యదర్శి సమీర్, నాయకులు ప్రవీణ్, దిలీప్, కౌశిక్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రాయితీతో వ్యవసాయ పరికరాలు పంపిణీ

### - మండల వ్యవసాయ అధికారి వీర నరేష్



గుడిబండ,మేజర్ న్యూస్ :గతంలో వ్యవసాయ యంత్రికరణల కోసం దరఖాస్తు చేసుకున్న మండల రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన రాయితీతో కూడిన వ్యవసాయ యంత్రికరణ పరికరాలను బుధవారం బాధిత రైతులకు పంపిణి చేసినట్లు గుడిబండ మండల వ్యవసాయశాఖ అధికారి వీర నరేష్ తెలిపారు. గుడిబండ మండలం,సీసీ గిరి గ్రామంలో రైతు సేవా కేంద్రంలో రైతులకు వ్యవ సాయ యాంత్రికరణ పరికరాలను పంపిణి చేసారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రికరణ2024 - 25 పథకం ద్వారా మంజూరైన సబ్సిడీతో కూడిన వ్యవసాయ పరికరాలను బాధిత రైతులు సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాలన్నారు. వ్యవసాయ యాంత్రికరణ పథకంలో భాగంగా డబ్బులు కట్టిన రైతులకు మండలంనకు మొత్తంగా 24 పవర్ వీడర్లు, 2 బ్రష్ కట్టర్లు, 15 బ్యాటరీ స్ప్రేయర్లు, 3 పవర్ స్ప్రేయర్లు, 2 ఇంజిన్ మోంటెడ్ స్ప్రేయర్లు, 5 బోదుల గుంటుకలు, 5 అయిదు మడకలు, 1 విత్తనం గొర్రు, 2 టిల్లర్లు, 4 రోటవేటర్లు సబ్సిడీలతో మంజూరు కావడం జరిగిందన్నారు. వాటిని రైతులకు సబ్సిడీ ద్వారా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం అధికారి మహేష్, గుడిబండ మండల టిడిపి కన్వీనర్ మద్దనకుంటప్ప, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్, క్లస్టర్ ఇంచార్జ లక్ష్మీనరసప్ప, టిడిపి నాయకులు సిద్దప్ప, తిప్పేస్వామి, మాలెగౌడ్, బుడెన్ సాబ్, యాంజెరప్ప, రంగప్ప, ఈశ్వరప్ప, అశ్వత్తప్ప రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో మహిళ మృతి



మడకశిర, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దిగువ అచ్చంపల్లి గ్రామానికి చెందిన పుష్పావతి అనే మహిళ విద్యుత్ షాక్ తో బుధవారం మృతి చెందింది, కుటుంబ సభ్యుల్ను తెలిపిన వివరాల మేరకు దిగువ అచ్చంపల్లి గ్రామంలో నివసిస్తున్న పుష్పవతి అనే మహిళ వ్యక్తిగత అవసరాల కోసం బుధవారం మధ్యాహ్నం సమయంలో నీటి సంపులో ఉన్న నీటిని నీటి డ్రమ్ములో నింపాలనే ఉద్దేశంతో విద్యుత్ మోటారు స్విచ్ ఆన్ చేయడంతో విద్యుత్ షాక్ తగిలి ఆమె అపస్మారక స్థితిలోపడిపోవడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికితరలించగా అప్పటికే ఆమె మృతి చెందడంతో కుటుంబ సభ్యుల బాధ వర్ణ నానితం. మృతురాలు పుష్పావతికి ముగ్గురు ఆడపిల్లలు ఒక కుమారుడు సంతానం.

## పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్ర స్థావరాలు కూల్చి వారిని మట్టుబెట్టిన ధైర్య సాహసులు మురళి నాయక్




అగళి మేజర్ న్యూస్: పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్ర స్థావరాలు కూల్చి వారిని మట్టుబెట్టిన ధైర్య సాహసులు చేసి మురళి నాయక్ అసువులు బాసారని అయన సేవలు దేశచరిత్రలో నిలిచిపోతాయని కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండలం లో ఆపరేషన్ సింధూర్ విజయవంతాన్ని పురస్కరించుకొని దేశ సైన్యానికి మద్దతుగా బుధవారం శంకరేశ్వరస్వామి దేవాలయం నుండి పుర వీదు ల గుండా బస్ స్టాండ్ ఆవరణంలోని ఎన్టీఆర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఊరేగింపుగా వెళ్లి మురళి నాయక్ చిత్రపటానికి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఆంధ్ర ప్రదేశ్ ముద్దు బిడ్డ మురళి నాయక్ కి ఘన నివాళి అర్పించారు. సైన్యం పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్ర స్థావరాలు కూల్చి వేసి వారిని మట్టుబెట్టిన ధైర్య సాహసాలు గుర్తు చేశారు. త్రివిధ దళాల సైన్యానికి ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతుగా ఉండాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కుమారస్వామి ప్రధాన కార్యదర్శి జయన్న. కోడిపల్లి రమేష్. ఎమ్మార్ శివన్న. ఏపీవో మంజునాథ్. బిజెపి మండల అధ్యక్షులు విక్టోరియా రాణి. మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జయలక్ష్మి. టీచర్ సెల్ కన్వీనర్ లక్ష్మీనారాయణ. కిసాన్ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ కె ఆర్ వి గుప్తా. కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రంగే గౌడ్. కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెలవాయి నాగరాజు. మఠం లక్ష్మీనారాయణ. గుప్తా కాలేజ్ ప్రిన్సిపాల్ రఘురాం. గోవిందప్ప. నటరాజ్. రవి. రామన్న. ది పెన్ గౌడ్. జనసేన నాయకులు భాను ప్రకాష్. రమేష్. ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యుపిఎస్సి సివిల్ లో 30వ ర్యాంక్ సాధించిన దీక్షిత్

**- అభినందించిన మాజీ మంత్రి రఘువీరారెడ్డి**



అమరాపురం, మేజర్ న్యూస్ : యుపిఎస్‌సి సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఆల్ ఇండియా 30వ ర్యాంకు సాధించిన అమరాపురం పట్టణంనకు చెందిన కుంచిటి వక్కలిగ ఈశ్వరప్ప పద్మావతి దంపతుల కుమారుడు దీక్షిత్ ను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు,మాజీ మంత్రి రఘువీరా రెడ్డి బుధవారం ఫోన్ ద్వారా అభినం దించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ,దీక్షిత్ విజయం యువతకు స్ఫూర్తినిస్తుందని ప్రతిభ, కష్టపడితే ఏమైనా సాధించ వచ్చని దిక్షిత్ నిరూపిం చాడని అయన కొనియా డారు. విద్యార్థులు, యువత దిక్షిత్ ను ఆదర్శంగా తీసుకుని ముందడుగు వేయాలని అయన ఆకాంక్షించారు. దిక్షిత్ తల్లీతండ్రులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# బిజెపి, జనసేన పార్టీల నేతలకు అపకారం చేయను...

**నా భూములను ఎంపిపి ఆదినారాయణ అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు : పల్లె రఘునాథరెడ్డి**

పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాలోని బిజెపి, జనసేన పార్టీలకు చెందిన నాయకులకు నేను ఎలాంటి అపకారం చేయలేదని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బిజెపి, జనసేన పార్టీలకు చెందిన నాయకులను తాను ఇబ్బంది పెడుతున్నట్టు పత్రికలలో వస్తున్నాయని, ఆ పార్టీ నాయకుల పై తనకు అపారమైన గౌరవం ఉందన్నారు. మా విజయానికి కూటమి నాయకులు పనిచేశారని వారికి మేలు చేస్తాము తప్ప అపకారం చేసే ఆలోచనే లేదన్నారు. ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ ఇప్పటికి నాలుగు పార్టీలు మారి బిజెపిలో ఉన్నాడని, ఆదినారాయణ తమకు రావాల్సిన భూముల వాటాలను తన కుటుంబ సభ్యుల పేరుతో అక్రమ రిజిస్టర్ చేయించుకున్నారని, మాకు అన్యాయం చేసి మేమే అన్యాయం చేసినట్టు మాట్లాడడం సరైనది కాదన్నారు. జీవితంలో తాను ఒక సెంటు భూమి కూడా అక్రమంగా ఆక్రమించుకోలేదని, తాను ఎప్పుడు ఇలాంటి వాటికి పాల్పడినన్నారు. ఆదినారాయణ పలుచోట్ల భూములను ఆక్రమించుకున్నట్టు పత్రికలలో వస్తున్నాయని, తన భూములు ఎలా కాపాడుకోవాలో తనకు తెలుసు అన్నారు. జనసేన పార్టీ పేరు చెప్పుకుంటూ ఓ నయ వంచకుడు పసుపులేటి రమేష్ బాబు ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో చాలామందిని మోసం చేశాడని, ఈ మధ్యకాలంలో పోలీసులు అతనిని అరెస్టు చేస్తే తాను అరెస్టు చేయించినట్టు ప్రచారం చేసుకుంటున్నాడన్నారు. తనపై



అసత్య వార్తలు రాస్తున్న పత్రికలపై న్యాయబద్ధంగా పోరాటం చేస్తానని, తన ఆత్మగౌరవం దెబ్బతీసే విధంగా ప్రయత్నిస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. పల్లె రఘునాథ్ రెడ్డిని ఒక కోణంలోనే చూశారని, రెండోవైపు చూపిస్తానని జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. తాను ఎలాంటి అవినీతికి పాల్పడినని తన పేరు చెప్పి వసూళ్లు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. తన రాజకీయ జీవితంలో ఏనాడు మచ్చలు లేవని,తనపై దుమారం లేపడానికి ప్రయత్నిస్తున్న వారు ఇప్పటికైనా ఆపుకోవాలన్నారు. ఆధారాలు లేకుండా ఊహాగానాలు పత్రికలలో ప్రచురిస్తే పరువు నష్టం దావా వేసి చట్టపరమైన చర్యలకు సిద్ధమవుతానని హెచ్చరించారు.

## ఉపాధి పనులను పరిశీలించిన ఎంపీడీవో..



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండలంలోని బ్రాహ్మణపల్లిలో జరుగు ఉపాధి హామీ పనులను ఎంపీడీవో తనిఖీ చేయడం జరిగింది. ఈదుల బలాపురము చెత్త నుండి సంపద తయారీ కేంద్రమును జూలుకుంట సచివాలయం నందు సిబ్బంది హాజరు, సచివాలయం నుండి అందించు సేవలు తనిఖీ చేయడం అందుకు సంబంధించిన పలు సూచనలను తెలియజేశారు.

# ఉత్తమ ప్రతిభ పురస్కారాలకు పదవ తరగతి విద్యార్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం..

**- ఏపీ ఎస్ ఎఫ్, ఇన్స్ స్పైర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పురస్కారాల ప్రదానం**

**- ి అనంత జిల్లా విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**- ఏపీ ఎస్ ఎఫ్, ఇన్స్ స్పైర్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల రాఘవేంద్ర**

అనంతపురం విద్య మేజర్ న్యూస్: పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కుల, మతాలకు అతీతంగా త్వరలోనే ప్రతిభా పురస్కారాలు ప్రధానం చేయనున్నట్లు ఏపీ ఎస్ ఎఫ్, ఇన్స్ స్పైర్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల రాఘవేంద్ర పేర్కొన్నారు. బుధవారం నగరంలోని ఆ సంఘం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2024 - 25 సంవత్సరానికి గాను పదవ తరగతి పరీక్షల్లో 550 మార్కులు ఆపైన సాధించిన ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 63 మండలాల విద్యార్థిని ,విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను, కులం మతాలకు అతీతంగా త్వరలోనే ప్రధానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని కులాల మతాల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే పదవ తరగతి విద్యార్థులు 550 మార్కులు పైబడి వచ్చిన సాధించిన మార్కుల జాబితా, ఆధార్ కార్డు, టిసి,రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు ఇవన్నీ జిరాక్స్ కాపీలను పోస్ట్ ద్వారా జిల్లా కేంద్రంలోని ఏపీఎస్ఎఫ్ కార్యాలయం, థర్డ్ ఫ్లోర్, లేవీస్ షోరూం పక్కన, కోర్టు రోడ్డులో ని అడ్రస్ కు ఈనెల 26వ తేదీ లోపు




పంపించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్ స్పైయర్ కన్వీనర్ జిలాన్ భాష, ఏపీ ఫిజికల్ ఎడ్యుకేషన్ జిల్లా కార్యదర్శి, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ఇన్స్పైర్ కో కన్వీనర్ గంగాధర్, శ్రీనివాసులు , గోపాల్ రెడ్డి, ఏపీ ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు గురు సాయి, సూరి , ఏపీ ఎస్ ఎఫ్ నగర నాయకులు సిద్దు, పవన్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఏదైనా వివరాలు, సమాచారం కోసం ఆకుల రాఘవేంద్ర సెల్:9985012181,8885012181, 7730814646 కు సంప్రదించాలని తెలిపారు.